కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ ఆదివారం 29 డిసెంబర్ 2024
సంపుటి: 14, సంచిక: 270 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## పేదల గొంతుక పీజేఆర్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళి



2

## కేటీఆర్‌కు ఈడీ నోటీసులు

జనవరి 7న విచారణకు రావాలని ఆదేశం



2

## దేశంలోనే తొలిసారి...

# స్మార్ట్ పోలీస్ ఏఐ

### కేసు నమోదు నుంచి విచారణ వరకూ విచారణాధికారికి సహకరిస్తుంది

- స్మార్ట్ పోలీస్ ఏఐ వ్యవస్థను అమలు చేస్తున్న ఏలూరు పోలీసులు
- వజ్రాస్త్రం పేరిట ఏఐ సాంకేతికతను వినియోగిస్తున్న విజయవాడ
- ఈ ఏడాది 1,229 కోట్ల మేర నగదును సైబర్ నేరగాళ్లు కాజేశారు
- పోలీస్ కమాండ్ కంట్రోల్‌తో లక్ష సీసీ కెమెరాల అనుసంధానం
- వేగవంతంగా పెరుగుతున్న సైబర్ నేరాలు
- డిజిపి ద్వారకా తిరుమల రావు వెల్లడి

డిజిటల్ అరెస్టు అనేది లేదు, కొత్తగా ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటు



**విజయవాడ డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** స్మార్ట్ పోలీసింగ్‌లో భాగంగా దేశంలోనే తొలిసారి ఏపీలో 'స్మార్ట్ పోలీస్ ఏఐ' వ్యవస్థను వినియోగిస్తున్నట్లు డిజిపి ద్వారకా తిరుమల రావు తెలిపారు. ప్రస్తుతం ఏలూరు జిల్లా పోలీసులు ఈ స్మార్ట్ పోలీస్ ఏఐను అమలు చేస్తున్నారు. కేసు నమోదు నుంచి విచారణ వరకూ ఈ స్మార్ట్ పోలీస్ ఏఐ విచారణాధికారికి సహకరిస్తుంది. ట్రాఫిక్, క్రౌడ్ మేనేజ్‌మెంట్ కోసం విజయవాడ పోలీసులు 'ఏఐ వజ్రాస్త్రం' పేరిట ఏఐ సాంకేతికత వినియోగిస్తున్నారు' అని డీజీపీ తెలిపారు. విజయవాడలోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో 2025 మార్చి 31 నాటికి లక్ష సీసీ కెమెరాలు అనుసంధా నిస్తామని ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో ఇప్పటికే 25 వేలకుపైగా సీసీ కెమెరాలను నేర నియంత్రణకు వినియోగిస్తున్నామన్నారు. గతంతో పోలిస్తే సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయన్నారు. ఈ ఏడాదిలో సైబర్ క్రైమ్‌కు సంబంధించి 916 కేసులు నమోదు కాగా, సుమారు రూ.1,229 కోట్ల మేర నగదును సైబర్ నేరగాళ్లు కాజేశారని పేర్కొన్నారు. డిజిటల్ అరెస్టు అనేది లేదని, అలాంటి కాల్స్‌ను ప్రజలు నమ్మొద్దన్నారు. కొత్తగా ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నాం. గంజాయి, డ్రగ్స్ కేసుల వ్యవహారంలో 'ఈగల్' వ్యవస్థ ప్రజల్లోకి బలంగానే వెళ్తోంది. 10,380 ఎకరాల్లో గంజాయి పంటను ధ్వంసం చేసి ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాల్సిందిగా గిరిజనులకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. డిప్యూటీ సీఎం భద్రతా వలయంలోకి నకిలీ ఐపీఎస్ రావడంపై విచారణ చేస్తున్నాం. అది ..మిగతా 2లో



## మన్మోహన్‌ను అవమానించిన బీజేపీ

### ప్రత్యేక స్థలం కేటాయించక పోవడం దారుణం

### సిక్కు సమాజాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ విమర్శలు

**న్యూఢిల్లీ డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను శనివారం ఢల్లీ నిగమ్‌బోధ్ ఘాట్ వద్ద నిర్వహించడం వివాదానికి దారి తీసింది. మాజీ ప్రధానిని, సిక్కు సమాజాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం 'పూర్తిగా అవమానించింది' అని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇతర నేతలకు ప్రత్యేక అంత్యక్రియల ప్రదేశాలు కేటాయించిన సందర్భాలను రాహుల్ ఉటంకించారు. అయితే కాంగ్రెస్ రాజకీయాలకు పాల్పడుతోందని బిజెపి ఆరోపించింది. మన్మోహన్ సింగ్‌ను 'ఎన్నడూ గౌరవించని' కాంగ్రెస్ 'ఆయన మరణం తరువాత రాజకీయాలకు పాల్పడడం శోచనీయం' అని బిజెపి సీనియర్ నేత సుధాంశు త్రివేది అన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి, పివి నరసింహారావు సహా గాంధీయేతర నేతలకు కాంగ్రెస్ ఎన్నడూ సముచిత గౌరవం ఇవ్వలేదని త్రివేది ఆరోపించారు. సింగ్ స్మారక చిహ్నానికి ప్రభుత్వం స్థలం కేటాయిస్తుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు, సింగ్ కుటుంబానికి కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే వర్తమానం పంపినట్లు హోమ్ మంత్రిత్వశాఖ శుక్రవారం రాత్రి పొద్దుపోయిన తరువాత ఒక ప్రకటన జారీ చేయడం ద్వారా కాంగ్రెస్ ఆరోపణను ఖండిరచిన తరువాత,సింగ్ అంత్యక్రియలు జరిగిన కొన్ని గంటల తరువాత రాహుల్ ఆ వ్యాఖ్యలు చేశారు. ఖర్గే శుక్రవారం సింగ్ కుటుంబాన్ని ..మిగతా 2లో

## తెలుగు భాషను కాపాడుకుందాం



### ఆత్మాభిమానాన్ని పెంచుకుందాం
### తెలుగు భాష ఔన్నత్యం కోసం కృషి చేద్దాం
### భాషా,సంస్కృతులను పరిరక్షించుకోవాల్సిందే
### ప్రపంచ తెలుగు రచయితల మహాసభలో
### జస్టిస్ ఎన్వీరమణ పిలుపు

**విజయవాడ, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** 'తెలుగు భాషను కాపాడుకుందాం. ఆత్మాభిమానాన్ని పెంచుకుందాం అనే నినాదంతో ఐక్యత చాటేందుకు నలుమూలల నుంచి విజయవాడకు తరలివచ్చిన ..మిగతా 2లో

## వైకాపా నేతలకు కళ్లు నెత్తికెక్కాయి

### ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే గట్టిగా బుద్ది చెబుతాం
### ఇది వైకాపా రాజ్యం అనుకుంటున్నారా?
### గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబుకు పరామర్శ
### దాడి గురించి ఆరా తీసిన పవన్ కళ్యాణ్

**కడప డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** అహంకారంతో వైకాపా నేతలకు కళ్లు నెత్తికెక్కాయని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఘాటుగగా హెచ్చరించారు. ఇది కూటమి ప్రభుత్వం.. వైకాపా రాజ్యం అనుకుంటున్నారా.. ఖబడ్దార్. ఇష్టారాజ్యంగా చేయలేరు. మీ అహంకారం ఎలా అణచివేయాలో మాకు తెలుసు. చేసి చూపిస్తాం. అధికారులపై దాడి చేస్తే తోలు తీస్తాం' అని పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. కడప ..మిగతా 2లో



## నిగమ్‌బోధ్ ఘాట్‌లో మన్మోహన్‌కు

# తుది వీడ్కోలు

### నివాళులు అర్పించిన ప్రధాని మోడీ, రాష్ట్రపతి ముర్ము
### ఉపరాష్ట్రపతి ధన్‌కడ్ మంత్రులు, స్పీకర్
### కాంగ్రెస్ కార్యాలయం నుంచి ఘాట్ వరకు అంతిమయాత్ర



**న్యూఢిల్లీ డిసెంబర్ 28(నిఘా న్యూస్):** ఇక సెలవ్ అంటూ ఆర్థికవేత్త మన్మోహన్ నింగికేగారు. దివంగత మాజీ ప్రధానికి వీడ్కోలు పలికారు. దివికేగిన దివంగత నేతకు ప్రముఖులు కడసారి శ్రద్ధాంజలి ఘటించారు. అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు ముగిశాయి. దిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో ఆయన పార్థివ దేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పాడె మోశారు.రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా హాజరై మాజీ ప్రధానికి తుది వీడ్కోలు పలికారు. త్రివిధ దళాల అధిపతులు మన్మోహన్‌కు నివాళులర్పించారు. అంత్యక్రియలకు దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, ..మిగతా 2లో

## చెరువుల కబ్జాలపై

# గ్రౌండ్ వర్క్ పూర్తి



### హైడ్రా పరిధిలో కూల్చివేతలు ఆగలేదు
### చెరువుల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత
### అక్రమ నిర్మాణాల కూల్చివేతలకు 15 బృందాలు
### హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

**హైదరాబాద్ డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** కొత్త సంవత్సరంలో హైడ్రా మరింత దూకుడు పెంచుతుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. కూల్చివేతలు ఆగలేదు. ఇంకా ఉంటాయని స్పష్టం చేశారు. చెరువుల హద్దులపై గ్రౌండ్ వర్క్ జరుగుతోందని అన్నారు. స్పష్టత రాగానే హైడ్రా యాక్టివ్‌గా ఉంటుందని తెలిపారు. చెరువులను అభివృద్ధి చేస్తూ, అక్రమ నిర్మాణాలు కూల్చేస్తామని స్పష్టం చేశారు. ఎల్టిఎఫ్ నిర్ధారణ అనంతరం అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని చెప్పారు. ఇందుకోసం 15 హైడ్రా ..మిగతా 2లో

## రేపటినుండి తిరుమలలో అధ్యయనోత్సవాలు



జనవరి 10 నుంచి 19 వరకు వైకుంఠద్వార దర్శనం

దర్శనం టిక్కెట్లు ఉన్నవారికే అనుమతి


91 కేంద్రాల్లో టోకెన్ల అమ్మకం

టిటిడి ఇవో శ్యామలరావు వెల్లడి

2

## ఈ నెల 30న తెలంగాణ అసెంబ్లీ సమావేశం

దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు అసెంబ్లీ నివాళి



2

## తెలంగాణ నేతల సిఫారసులకు నో

ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకో లేదన్న టీటీడీ ఈవో



2

# నిగమ్‌బోధ్ ఘాట్‌లో మన్మోహన్‌కు తుది వీడ్కోలు



మొదటి పేజీ తరువాయి...

భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హాజరయ్యారు. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్, విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు. మన్మోహన్ పార్థివదేహాన్ని పార్టీ నేతలు, కార్యకర్తల సందర్శనార్థం శనివారం ఉదయం ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చారు. కాంగ్రెస్ నేతలు రాహుల్, సోనియా, ప్రియాంక గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి తదితరులు నివాళులర్పించారు. తర్వాత అక్కడినుంచి నిగమ్‌బోధ్ ఘాట్ వరకు అంతిమయాత్ర కొనసాగింది. ఈ సమయంలో రాహుల్.. మన్మోహన్ కుటుంబం వెన్నంటే ఉన్నారు. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గురువారం రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా పని చేశారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. అంతకుముందు మన్మోహన్ సింగ్ మృతికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని సతీమణి గురుశరణ్ సింగ్, కుటుంబ సభ్యులకు బైడెన్ దంపతులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈమేరకు వైట్‌హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది.

## పేదల గొంతుక పీజేఆర్

హైదరాబాద్ డిసెంబర్ 28(నిఘా న్యూస్): పేద ప్రజలకు అన్ని వేళలా అండగా నిలిచిన వ్యక్తి మాజీ మంత్రి పి.జనార్దన్ రెడ్డి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. పీజేఆర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. 1994 నుంచి 1999 వరకు సీఎల్పీ నేతగా ఆయన పని చేసిన ఆయన నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడారని, తెలంగాణ వాదానికి బలమైన గొంతుకగా నిలిచారని సీఎం తెలిపారు. కాగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం రోజే పిజెఆర్ గుండెపోటుతో హఠాన్మరణం చెందారు.

## ఈ నెల 30న తెలంగాణ అసెంబ్లీ సమావేశం



హైదరాబాద్ డిసెంబర్ 28(నిఘా న్యూస్): దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళి అర్పించేందుకు తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఈ నెల 30వ తేదీన జరగనుంది. సోమవారం ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం కానుంది. సంతాప దినాల్లో భాగంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు శాసన సభ నివాళులర్పించనుంది. భారత మాజీ ప్రధాని, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్(92) గురువారం రాత్రి కన్నుమూశారు. గత కొన్నాళ్లుగా వృద్ధాప్య సంబంధ సమస్యలతో బాధపడుతున్న ఆయన గురువారం రాత్రి స్పృహ కోల్పోవడంతో కుటుంబసభ్యులు దవాఖానకు తరలించారు. దాదాపు గంటన్నర పాటు ఆయనకు చికిత్స అందించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని, 9.51 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారని ఎయిమ్స్ ప్రకటించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం ఏడు రోజుల సంతాప దినాలను కూడా ప్రకటించింది.

## మన్మోహన్‌ను అవమానించిన బిజెపి

మొదటి పేజీ తరువాయి...

సంప్రదించిన పిమ్మట స్మారక చిహ్నం ఏర్పాటయ్యే చోట అంత్యక్రియలు నిర్వహించ వలసిందని ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. అయితే, ఆ డిమాండ్‌కు ప్రభుత్వం అంగీకరించలేదు. దీనితో 'దేశ తొలి సిక్కు ప్రధాని'ని అధికార బిజెపి అవమానించిందని కాంగ్రెస్ ఆరోపించింది. సింగ్‌ను 'భారత మాత్ర గొప్ప పుత్రుడు, సిక్కు సమాజం నుంచి తొలి ప్రధాని' అని రాహుల్ అభివర్ణిస్తూ, శనివారం నిగమ్‌బోధ్ ఘాట్‌లో అంత్యక్రియలు నిర్వహించడం ద్వారా ప్రస్తుత ప్రభుత్వం ఆయనను పూర్తిగా అవమానించింది' అని ఆరోపించారు. 'ఇప్పటి వరకు మాజీ ప్రధానులు అందరినీ గౌరవిస్తూ, ప్రతి ఒక్కరూ ఏమాత్రం అసౌకర్యం లేకుండా అంతిమ దర్శనం చేసుకుని, శ్రద్ధాంజలి ఘటించేందుకు వీలుగా అధీకృత శ్మశాన వాటికల్లో వారి అంత్యక్రియలు నిర్వహించడమైంది' అని ఆయన తెలిపారు. సింగ్ అత్యధిక గౌరవానికి, స్మారక చిహ్నానికి అర్హుడని రాహుల్ పేర్కొన్నారు. 'దేశ మహోన్నత పుత్రునికి, ఆయనకు గర్వకారణమైన సమాజానికి ప్రభుత్వం మన్నన చూపి ఉండవలసింది అని రాహుల్ అన్నారు. ప్రధానిగా సింగ్ హయాంలో భారత్ ఆర్థిక అగ్ర రాజ్యం అయిందని, ఆయన విధానాలకు ఇప్పటికీ దేశంలోని నిరుపేదలు, వెనుకబడిన తరగతుల మద్దతు లభిస్తోందని రాహుల్ గుర్తు చేశారు. కాగా, కాంగ్రెస్ లోకసభ విప్ మాణిక్కం ఠాగూర్ 2016లో మాజీ ప్రధాని ఎబి వాజ్‌పేయి అంత్యక్రియల ఫుటేజ్‌ను పంచుకుంటూ, ఆ విధంగా ప్రవర్తించడం ఎంతో బాధిస్తోంది' అని అన్నారు. ప్రజల ఒత్తిడితోనే బిజెపి ప్రభుత్వం భవిష్యత్తులో ఒక స్మారకచిహ్నం నిర్మించాలనే ఆలోచన ఉన్నట్లు ప్రకటించిందని రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ఆరోపించారు.

## తెలుగు భాషను కాపాడుకుందాం

మొదటి పేజీ తరువాయి...

వారందరికీ వందనాలు' అని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. విజయవాడలో జరుగుతున్న ప్రపంచ తెలుగు రచయితల ఆరో మహాసభల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు.'తెలుగు భాషా, సంస్కృతిని పరిరక్షించుకున్నప్పుడే మనం గొప్పవారమవుతాం. జాతి మనుగడకు, వికాసానికి ధైర్యం కావాలి. భాష లేకపోతే.. ఎన్ని ఉన్నా చరిత్ర లేని అనాథలం, అక్షరం లేని అభాగ్యులం అవుతామన్నారు. విశ్వవ్యాప్తంగా ఉన్న తెలుగువారు మన సంస్కృతి, భాషను మరిచిపోకూడదని.. తెలుగు జాతి కీర్తి ప్రతిష్ఠలు నిత్యం వెలుగొందాలని కోరుకునే వ్యక్తిని నేను. తెలుగు భాషను దేశంలో వంద మిలియన్లకు పైగా మాట్లాడతారు. తెలుగుభాష పలుకుబడి వినసొంపైనది. అది సంగీతంలా ఉంటుంది. సామాన్య ప్రజలు కూడా కవితా ధోరణిలో మాట్లాడగలిగే అందమైన భాష తెలుగు. ఇంత అద్భుతమైన మన తల్లి భాష తెలుగును.. వ్యాపార, రాజకీయ ప్రయోజనాల కోసం వేరే భాష, సంస్కృతి వచ్చి కొల్లగొట్టడాన్ని మనం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదన్నారు. మన సంస్కృతి, భాష చిరకాలం నిలిచి ఉండేలా.. శ్రీశ్రీ, ఆరుద్ర, విశ్వనాథ సత్యనారాయణ, సినారెలాంటి గొప్ప కవులు, రచయితలు.. భానుమతి, సూర్యకాంతం, జమున, సావిత్రి, గుమ్మడి, జగ్గయ్య, అక్కినేని, ఎన్టీఆర్, రేలంగి, ఎస్వీఆర్, ఘంటసాల, మంగళంపల్లి బాలమురళీకృష్ణ, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఇలా ఎందరెందరో దిగ్గజాల ఘనమైన వారసత్వం మనది. ఈ వారసత్వం మరవకండి. మీరు గుర్తుంచుకోండి.. మీ పిల్లలకు గుర్తు చేయండి. 'భాష అనేది భావ వ్యక్తీకరణకు ఒక సాధనం. ప్రస్తుత కర్తవ్యం అభివృద్ధితోపాటు.. భాషా సంస్కృతులను మనం రక్షించుకోవాలన్నారు. 'ఎన్టీఆర్ వల్ల తెలుగు భాషకు.. ప్రజలకు గౌరవం పెరిగింది. ప్రభుత్వ అవార్డులకన్నా.. సమాజాన్ని మేల్కొలిపే రచనలే మిన్న. తెలుగును పరిపుష్టం చేసేలా ప్రభుత్వాలు ఆలోచించాలి. పత్రికలు, ఛానళ్లు తెలుగు అభివృద్ధికి పాటుపడాలి. తమిళనాడు తరహాలో మన పాలకులూ భాషాభివృద్ధికి కృషి చేయాలి. తెలుగుకు మద్దతిచ్చేవారికే ఓటు అని ప్రజలతో చెప్పించాలి. అలా చెప్పిస్తేనే.. మాతృభాష అభివృద్ధి, వైభవం దక్కుతుంది' అని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. 'తెలుగు తల్లి ముద్దుబిడ్డ, మహోన్నత వ్యక్తి, తుది శ్వాస వరకూ తెలుగు భాష, సంప్రదాయాల పరిరక్షణ కోసం పోరాడిన యోధుడు రామోజీరావు సభా వేదిక నుంచి మిమ్మల్నందర్నీ చూస్తుంటే, యావత్ తెలుగు ప్రపంచం నా ముందు సాక్షాత్కరిస్తోందని అన్నారు. తెలుగు భాష కీర్తి పతాకను ఎగుర వేసేలా సభలు నిర్వహిస్తున్న అందరికీ తెలుగు బిడ్డగా కృతజ్ఞతలు తెలియజేశారు. తెలుగు సాహిత్యం, వైభవం గురించి అనర్గళంగా ఇక్కడ మాట్లాడారన్నారు. తెలుగు జాతి అంటే మదరాసీలు కాదని తెలుగు రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ప్రాణాలు విడిచారన్నారు. పురాణాలు, ఇతిహాసాలు దాటి ప్రజల భాషగా తెలుగు భాష మారిందన్నారు. ఒక సంగీతం తరహాలో అందమైన భాష తెలుగు భాష అని కొనియాడారు. వ్యాపార, రాజకీయ ప్రయోజనాలతో తెలుగు భాషను అణగదొక్కారని విమర్శించారు. తగినంత గుర్తింపు కూడా భాషకు దక్కలేదన్నారు. వాడుక భాషలో మనం ఇంకా ప్రజలకు దగ్గర కాలేదని.. తెలుగు భాష వృద్ధిపై మన ప్రభుత్వాలు దృష్టి పెట్టింది లేదన్నారు. కొన్ని దేశాల్లో వారి మాతృభాషలో విద్యాబోధన చేసి అద్భుతాలు సాధించారని వెల్లడిరచారు. వారి సాంకేతికతను, విజయాలను వారి భాషలోనే రాసుకున్నాయన్నారు. భవిష్యత్తుతరాలకు మాతృభాషపై ఒక గౌరవం కలిగించాయన్నారు. ఆ తరహాలో మన తెలుగు భాషకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. 'పర భాషను నేర్చుకోండి. వ్యామోహం పెంచుకోకండి. నా సంస్కృతి నాశనం కాకుండా చూడాలని గాంధీజీ చెప్పేవారు. మాతృభాషలో విద్యను అభ్యసించి చాలా మంది ఉన్నత స్థితికి చేరారు. పెట్టుబడిదారులు ఇంగ్లీషు భాష ఉంటేనే ఉద్యోగాలు అనే పరిస్థితి కల్పించారు. తెలుగు భాషలోచదివి. దేశ విదేశాల్లో రాణిస్తున్న వారు ఎందరో. ప్రజా బాహుళ్యంలో మాతృభాషలోనే అన్ని నిర్ణయాలు ఉండాలి. ప్రభుత్వాలు కూడా తెలుగు భాషలోనే ఆదేశాల కాపీలు ఇచ్చే ఆలోచన చేయాలి. తెలుగు భాష వైభవం వల్లే తెలుగు రాష్ట్రాలకు కీర్తి ఉంటుంది. మన ఆచార, వ్యవహారాలు సక్రమంగా అమలు చేయాలి. అభివృద్ధితో పాటు భాషా సంస్కృతిని అలవాటు చేసుకోవాలని జస్టిస్ ఎన్వీ రమణ వెల్లడిరచారు. మాతృభాషపై మమకారం ఉన్న వారి వల్లే మన భాషకు గౌరవం దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ వంటి వారి వల్ల మన భాషకు, మన తెలుగు వాళ్లకు గౌరవం పెరిగిందన్నారు. మానవ బంధాలతో కూడిన రచనలే కలకాలం ప్రజల్లో నిలుస్తాయని కన్యాశుల్కం వంటి రచనలే ఇందుకు ఉదాహరణ అని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే అవార్డులు కన్నా, సమాజాన్ని మేల్కొలిపే రచనలే మిన్న అని తెలిపారు. తెలుగు భాషను పరిపుష్టం చేయాలనే ఆలోచనపై ప్రభుత్వం సానుకులంగా స్పందించాలని కోరారు. పత్రికలు, టీవీ ఛానళ్లు కూడా తెలుగు భాష అభివృద్ధి కోసం పాటుపడాలని.. లేదంటే భవిష్యత్తులో తెలుగు పేపర్లు, ఛానళ్లు చూసే పరిస్థితి ఉండదన్నారు. 'తమిళనాడులో అక్కడ భాషాభివృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుంటున్నారని.. ఆ తరహాలో మన దగ్గర పాలకులు స్పందించడం లేదు. అక్కడ ఉన్న ఐక్యత, మన దగ్గర లేదనేది వాస్తవం. కవులు, భాషాభిమానులను చూసి ప్రభుత్వాలు భయపడవు. ప్రజలను కూడా తెలుగు భాషోద్యమంలో భాగస్వామ్యం చేయాలి. ప్రజల మద్దతుతో మన ప్రభుత్వం ఏర్పడుతుంది. తెలుగు భాషకు మద్దతు ఇచ్చేవారికే ఓటు అని ప్రజలతో చెప్పించండి. అప్పుడే మన భాష అభివృద్ధి, వైభవం తప్పకుండా సాకారం అవుతుందని ఎన్వీ రమణ పేర్కొన్నారు.కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం భాష అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఏపీలో ఏర్పాటు చేయాలని కోరారు. గత ప్రభుత్వం తెలుగు భాషను అణచివేసేలా ఇచ్చిన జివో 85ను రద్దు చేయాలన్నారు.

## కేటీఆర్‌కు ఈడీ నోటీసులు

### జనవరి 7న విచారణకు రావాలని ఆదేశం

హైదరాబాద్ డిసెంబర్ 28(నిఘా న్యూస్): ఫార్ములా ఈ-రేసు కేసులో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఈడీ నోటీసులు ఇచ్చింది. జనవరి 7న విచారణకు రావాలని అందులో పేర్కొన్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌కు, హెచ్‌ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్‌ఎన్ రెడ్డికి కూడా ఈడీ నోటీసులు ఇచ్చింది. జనవరి 2, 3న విచారణకు రావాలని అరవింద్, బీఎల్‌ఎన్ రెడ్డికి ఇచ్చిన నోటీసుల్లో పేర్కొన్నారు. ఏసీబీ ఎఫ్‌ఐఆర్ ఆధారంగా పీఎంఎల్‌ఏ కింద ఈడీ విచారణ చేస్తోంది.

## తెలంగాణ నేతల సిఫారసులకు నో

### ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకో లేదన్న టీటీడీ ఈవో

తిరుమల డిసెంబర్ 28(నిఘా న్యూస్): తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను స్వీకరిస్తున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. తెలంగాణ లీడర్ల విజ్ఞప్తి మేరకు సానుకూలంగా స్పందించి వారంలో రెండు రోజులు సిఫారసు లేఖలు స్వీకరించేందుకు టీటీడీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఈ క్రమంలో తెలంగాణ రాజకీయ నాయకుల సిఫారసు లేఖల స్వీకరణపై టీటీడీ ఈవో శ్యామల రావు కుండబద్దలు కొట్టారు. తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలు స్వీకరిస్తున్నట్లు జరుగుతోన్న ప్రచారాన్ని ఆయన ఖండిరచారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను స్వీకరిస్తున్నట్లు వస్తున్న వార్తలు నిజం కాదని తెలిపారు. మీడియాలో అలా ప్రచారం జరుగుతోందని, కానీ తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖల స్వీకరణపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఈవో శ్యామల రావు వివరణ ఇచ్చారు. ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమలలో తెలంగాణ లీడర్ల సిఫారసు లేఖలు స్వీకరించక పోవడంపై రాష్ట్రానికి చెందిన ప్రజా ప్రతినిధులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ టీటీడీ తీరును బహిరంగంగానే తప్పుబట్టారు. తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలు స్వీకరించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే తెలంగాణ లీడర్ల సిఫారసు లేఖలు స్వీకరించేందుకు టీటీడీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని, వారంలో రెండు రోజులు సిఫారసు లేఖలపై దర్శనానికి అవకాశం కల్పించినట్లు మీడియాలో పెద్ద ఎత్తున కథనాలు వెలువడ్డాయి. దీంతో అప్రమత్తమైన టీటీడీ ఈవో శ్యామల రావు. తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖల స్వీకరణపై క్లారిటీ ఇచ్చారు. తెలంగాణ లీడర్ల లేఖలపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు.

## వైకాపా నేతలకు కళ్లు నెత్తికెక్కాయి

మొదటి పేజీ తరువాయి...

రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబును డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం పవన్ మీడియాతో మాట్లాడారు. 'గాలివీడు ఎంపీడీవో జవహర్‌బాబును అమానుషంగా కొట్టారు. అధికారులపై దాడి చేయడం వైకాపాకు కొత్త కాదు. ఆధిపత్యం, అహంకారంతో అధికారులపై దాడులు చేస్తే ఎలాంటి శిక్షలు పడతాయో చూపిస్తాం. పులివెందుల నియోజకవర్గంలో ఓ రైతు కుటుంబం ఆత్మహత్యపై పవన్ స్పందించారు. ఆ ఘటన బాధాకరమని. దీనిపై విచారణ జరుగుతోందని పేర్కొన్నారు. రెండ్రోజుల క్రితం రైతు తన భూమి మ్యుటేషన్ పెట్టుకున్నారు. ఎలాంటి పరిస్థితుల్లో ఈ ఘటన జరిగిందో నివేదిక వచ్చాక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపీడీవో జవహర్‌బాబుపై దాడి జరిగిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఆయన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరామర్శించి దాడి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పవన్ మీడియాతో మాట్లాడుతూ ఈ ఘటనను తీవ్రంగా ఖండిరచారు. బాధ్యులను వదిలిపెట్టమని హెచ్చరించారు. ఇదిలాఉండగా, పవన్‌ని చూసేందుకు అక్కడికి వచ్చిన పలువురు అభిమానులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఆయన సీరియస్‌గా మీడియాతో మాట్లాడుతున్న సమయంలో 'ఓజీ.. ఓజీ.. ఓజీ' అంటూ స్లోగన్లు చేశారు. దీనిపై ఆయన ఆగ్రహానికి గురయ్యారు. 'ఏంటయ్యా మీరు. ఎప్పుడు ఏ స్లోగన్ ఇవ్వాలో మీకు తెలియదు. పక్కకు రండి' అంటూ తన అసహనాన్ని తెలియజేశారు. పవన్ కళ్యాణ్ ప్రస్తుతం రాజకీయాల్లో ఎంతో బిజీగా ఉన్నారు. వరుస మీటింగ్స్, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. మరోవైపు, దర్శక - నిర్మాతలకు ఇబ్బందులు కలగకుండా ఇప్పటికే పట్టాలెక్కించిన సినిమాలను పూర్తిచేస్తున్నారు. తన తదుపరి చిత్రాలు 'ఓజీ', 'హరిహర వీరమల్లు' షూట్స్‌లో వీలు కుదిరినప్పుడు పాల్గొంటున్నారు. సుజీత్ దర్శకత్వంలో ఆయన నటిస్తోన్న చిత్రమే 'ఓజీ'. యాక్షన్ థ్రిల్లర్ ఫిల్మ్‌గా ఇది సిద్ధమవుతోంది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై దానయ్య నిర్మిస్తున్నారు.

## దేశంలోనే తొలిసారి... స్మార్ట్ పోలీస్ ఏఐ

మొదటి పేజీ తరువాయి...

భద్రతాపరమైన లోటు కాదని భావిస్తున్నాం. భూకబ్జాలు, ఇసుక అక్రమ తవ్వకాలు, రేషన్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడేవారిపై పీడీ యాక్టు నమోదు చేస్తున్నాం. సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టుల వ్యవహారంపై ఇప్పటివరకూ 572 కేసులు నమోదయ్యాయి. ఈ తరహా కేసుల్లో నిందితులపై రౌడీషీట్, సైబర్ షీట్‌లను నమోదు చేస్తున్నాం అని డీజీపీ వెల్లడించారు.

## రేపటి నుండి తిరుమలలో అధ్యయనోత్సవాలు

తిరుమల డిసెంబర్ 28(నిఘా న్యూస్): తిరుమలలో వైకుంఠఏకాదశి కార్యక్రమాలు ఘనంగా జరుగుతాయి. 2025 జనవరి 10 వైకుంఠఏకాదశి సందర్భంగా 10 రోజుల పాటు అనగా జనవరి 10 నుంచి 19 వతేదీ వరకు తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠద్వార దర్శనాన్ని ఏర్పాటు చేస్తామని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో శనివారం నిర్వహించిన డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో ఆయన భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబరు 30వ తేదీ నుండి అధ్యయనోత్సవాలు ప్రారంభమవుతాయి. ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11 రోజులు ముందు నుండి శ్రీవారి సన్నిధిలో అధ్యయనోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. వైకుంఠ ద్వార దర్శనం కోసం భక్తులు క్యూలైన్లలో ఎక్కువ సమయం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా భక్తులకు టైంస్లాట్ టోకెన్లు జారీ చేస్తామని తెలిపారు. ఈ టికెట్లను ( రూ. 300 .. ప్రత్యేక దర్శనం ) ఇప్పటికే ఆన్ లైన్ లో విడుదల చేశామన్నారు. ఇక శ్రీవాణి దర్శన టికెట్లు జనవరి 10న 1500, మిగిలిన 9 రోజులకు 2000 టికెట్లు, గదుల కోటాను డిసెంబరు 23న ఆన్‌లైన్‌లో విడుదల చేసినట్లు డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో తెలిపారు. - ఆన్‌లైన్‌లో దర్శనం బుక్ చేసుకున్న దాతలకు రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన క్యూలైన్ ద్వారా దర్శనానికి అనుమతిస్తారు. సామాన్య భక్తుల సౌకర్యార్థం జనవరి 8 నుండి 11వ తేదీ వరకు దాతలకు గదుల కేటాయింపు ఉండదు. మిగతారోజుల్లో దాతలు యథావిధిగా గదులు బుక్ చేసుకోవచ్చని ఈవో శ్యామలరావు తెలిపారు. తిరుపతిలోని 8 కేంద్రాలలో 87 కౌంటర్లు, తిరుమలలో 4 కౌంటర్లు కలుపుకుని మొత్తం 91 కౌంటర్ల ద్వారా టోకెన్లు మంజూరు చేస్తారు. జనవరి 10, 11, 12 తేదీలకు సంబంధించి మొదటి మూడు రోజులకు జనవరి 9వ తేదీన ఉదయం 5 గం.ల నుండి 1.20 లక్షల టోకెన్లు జారీ చేయాలని టీటీడీ నిర్ణయం తీసుకుంది. జనవరి13 నుండి 19వ తేదీ వరకు ఏ రోజుకారోజు ముందు రోజు భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, విష్ణు నివాసంలలో టోకెన్లు జారీ చేస్తారు. సర్వదర్శనం టోకెన్ల కలిగిన భక్తులు తమకు కేటాయించిన సమయానికి తిరుమలకు వచ్చి స్వామివారి దర్శించుకోవాలని విజ్ఞప్తిచేశారు. గోవిందమాల భక్తులు కూడా దర్శన టోకెన్లు పొంది దర్శనానికి రావాలని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం తిరుపతిలో ఇందిరా మైదానం, రామచంద్ర పుష్కరిణి, శ్రీనివాసం కాంప్లెక్స్, విష్ణునివాసం కాంప్లెక్స్, భూదేవి కాంప్లెక్స్, బైరాగిపట్టెడలోని రామానాయుడు ఉన్నత పాఠశాల, ఎంఆర్ పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జీవకోనలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అదేవిధంగా తిరుమల స్థానికుల కోసం తిరుమల బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో టోకెన్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. కౌంటర్లు ఏర్పాటు చేస్తున్న ప్రాంతాల్లో భక్తులకు ప్రత్యేకంగా క్యూలైన్లు, బారీకేడ్లు, తాగునీరు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలు కల్పిస్తామని ఈవో తెలిపారు. దర్శనటోకెన్లు గల భక్తులను మాత్రమే తిరుమల శ్రీవారి దర్శనానికి అనుమతిస్తామని తెలిపారు. చంటిపిల్లల తల్లిదండ్రులతో పాటు వృద్ధులు, దివ్యాంగులు, ఎన్‌ఆర్‌ఐ, రక్షణ సిబ్బంది తదితర ప్రత్యేక దర్శనాలను ఈ పది రోజులపాటు రద్దు చేయడమైనది. భక్తుల రద్దీ దృష్ట్యా వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాటు చేసిన 10 రోజులలో (జనవరి 10 నుంచి 19 వరకు) విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించరు. అయితే ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులు స్వయంగా వస్తే వారికి మాత్రం శ్రీవారి దర్శనం కల్పించడం జరుగుతుంది. జనవరి 7న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగుతుంది. జనవరి 10న వైకుంఠ ఏకాదశి నాడు ఉదయం 9 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారు స్వర్ణరథంపై ఆలయ నాలుగుమాడ వీధులలో భక్తులకు దర్శనమిస్తారు. జనవరి 11న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 5.30 నుండి 6.30 గంటల వరకు చక్రస్నానం ఉంటుంది. 2025వ సంవత్సరం డైరీలు, క్యాలెండర్లు తిరుమల, తిరుపతితో పాటు చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ, వైజాగ్‌లోని శ్రీవారి ఆలయాలు, ముంబయి, న్యూఢిల్లీ, వేలూరు, కాంచీపురంలోని సమాచార కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయి. ఆన్‌లైన్ ద్వారా కూడా క్యాలెండర్లు, డైరీలు బుక్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించారు. హిందు ధర్మ ప్రచారంలో భాగంగా ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ రాజ్(అలహాబాద్) వద్ద 2025 జనవరి 13 నుండి ఫిబ్రవరి 26వ తేది వరకు నిర్వహించనున్న ప్రతిష్టాత్మక కుంభమేళాలో శ్రీవారి నమూనా ఆలయాన్ని ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే ప్రయాగ్‌రాజ్‌లోని భజరంగ దాస్ రోడ్డు, వాసుకి ఆలయం ప్రక్కనే గల సెక్టారు 6 నందు శ్రీవారి ఆలయం నమూనా కోసం స్థలాన్ని కేటాయించారు. ఉత్తరాది భక్తులు శ్రీవారి వైభవాన్ని సంతృప్తిగా తిలకించేలా తిరుమల తరహాలో స్వామివారి కైంకర్యాలు, ఉత్సవాలు నిర్వహిస్తారు. ప్రతిరోజు ఈ నమూనా ఆలయంలో తిరుమల తరహాలో నిత్యం సుప్రభాతం నుండి ఏకాంత సేవ వరకు సేవలు నిర్వహిస్తామని . తిరుమలలో మాదిరిగానే శ్రీవారి కళ్యాణాలు జనవరి 18, 26, ఫిబ్రవరి 3, 12 తేదీలలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఈవో శ్యామలరావు తెలిపారు. నవంబరు నెలలో శ్రీవారిని 20.35 లక్షల మంది భక్తులు దర్శించుకోగా హుండీ ద్వారా రూ.111.30 కోట్లు ఆదాయం సమకూరింది.

## చెరువుల కబ్జాలపై గ్రౌండ్ వర్క్ పూర్తి

మొదటి పేజీ తరువాయి...

బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. భాగ్యనగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుందని తేల్చిచెప్పారు. అక్రమ నిర్మాణాలపై ప్రజల్లో అవగాహన కల్పించామని తెలిపారు. హైడ్రాకు త్వరలో ఒక ఎఫ్‌ఎం ఛానల్‌కు ప్రయత్నిస్తున్నాం. హైడ్రా వల్ల ప్రజల్లో భూములు, ఇల్లు క్రయవిక్రయాలపై అవగాహన పెరుగుతుంది. నగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుంది. జూలై తర్వాత అనధికారికంగా, వ్యాపార వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించే వాటిపై చర్యలు తప్పవు. వచ్చే ఏడాది నుంచి ప్రతి సోమవారం గ్రీవెన్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. ఎఫ్‌టీఎల్‌లో ఉన్న షెడ్లపై ప్రజలెవరు అద్దెకు తీసుకోవద్దు. ప్రజలు ఇచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరిస్తున్నాం అని రంగనాథ్ వెల్లడిరచారు. 2024 జూలై 19వ తేదీన హైడ్రా ఆవిర్భవించిందని అన్నారు. హైడ్రా 5 నెలల పని తీరు, వచ్చే ఏడాది కార్యాచరణను ప్రకటిస్తున్నామని రంగనాథ్ తెలిపారు. శనివారం హైడ్రా కార్యాలయంలో రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. 2050 కిలోమీటర్ల పరిధి.. తెలంగాణలో 33 శాతం హైడ్రా పరిధిలోకి వస్తుందని స్పష్టం చేశారు. హైడ్రా ఇప్పటికే 200 ఎకరాల భూమిని కాపాడిరదని గుర్తుచేశారు. ఇప్పటివరకు 8 చెరువులు, 12 పార్కులను కాపాడామని అన్నారు. బఫర్ జోన్‌లపై ప్రజల్లో అవగాహన పెరిగిందని రంగనాథ్ పేర్కొన్నారు. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. కొత్తగా 1025 చెరువుల హద్దులను ఏర్పాటు చేస్తున్నామని



రంగనాథ్ చెప్పారు. హైదరాబాద్‌లో హైడ్రా సమాచారం చేరవేయడం కోసం ఓ ఈఓ రేడియో ప్రారంభిస్తామని తెలిపారు. జూలై 19వ తేదీకు ముందు తర్వాత అక్రమ కట్టడాలను శాటిలైట్ ఇమేజ్ ద్వారా గుర్తిస్తున్నామని అన్నారు. అక్రమ నిర్మాణాలు కూల్చివేయడమే హైడ్రా పని కాదని.. 12 చెరువులను పునరుద్ధరణ చేస్తున్నామని చెప్పారు.డీఆర్‌ఎఫ్‌లో 72 టీమ్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కొంత మంది హైడ్రాపై అసత్య ప్రచారం చేస్తున్నారు. దానిని ఖండిస్తున్నామని రంగనాథ్ అన్నారు. 'హైడ్రా ఏర్పడి దాదాపు 5 నెలలు దాటింది. ఐదు నెలల అనుభవాలు, వచ్చే ఏడాది రూట్ మ్యాప్ సిద్ధం చేశాం. హెచ్‌ఎండిఎ వరకు హైడ్రా పరిధి ఉంది. జీహెచ్‌ఎంసీ చట్టం కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అధికారులను కేటాయించింది. 200 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించాం. 12 చెరువులు, 8 పార్కులను అన్యాక్రాంతం కాకుండా హైడ్రా కాపాడింది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌పై ప్రజల్లో అవగాహన పెరిగింది.1095 చెరువుల్లో వచ్చే ఏడాది ఎఫ్‌టీఎల్ నిర్ధారణ చేస్తాం. సాంకేతిక పరిజ్ఞానం, డాటాతో ఎఫ్‌టీఎల్ నిర్ధారణ చేస్తాం. ఎఫ్‌టీఎల్‌ను పారదర్శకంగా చేయడం మా బాధ్యత. శాటిలైట్ ఇమేజ్‌తో అత్యంత రెజల్యూషన్ ఉన్న డేటా తీసుకుంటున్నాం. 2006 నుంచి 2023 వరకు ఏరియల్ డ్రోన్స్‌తో తీసిన ఫొటోలను కూడా ఎఫ్‌టీఎల్ నిర్ధారణ కోసం తీసుకుంటున్నాం. ఎఫ్‌టీఎల్ మారడానికి గల కారణాలు స్పష్టంగా తెలుస్తుంది. శాస్త్రీయమైన పద్ధతుల్లోనే ఎఫ్‌టీఎల్ నిర్ధారణ జరుగుతుంది. నాలాలపై కిర్లోస్కర్ కంపెనీ చేసిన స్టడీని తీసుకుంటున్నాం. 5800 ఫిర్యాదులు హైడ్రాకు అందాయి. అనధికారిక నిర్మాణాలకు సంబంధించి 27 పురపారక సంఘాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి' అని రంగనాథ్ పేర్కొన్నారు.'27 పురపాలక సంఘాలపై కూడా మాకు అధికారం ఉంది. శాటిలైట్ ఇమేజ్‌ల ద్వారా ఆక్రమణలను గుర్తిస్తున్నాం. భవన నిర్మాణ వ్యర్థాల డంపింగ్‌పై కూడా దృష్టి పెట్టాం. 2025లో జియో ఫెన్సింగ్ సర్వే చేస్తాం. 12 చెరువుల పునరుద్ధరణకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాం. త్వరలోనే 72 డీఆర్‌ఎఫ్ బృందాలు అందుబాటులోకి వస్తాయి. నాగోల్‌లో ఉన్న డీఆర్‌ఎఫ్ కేంద్రాన్ని బలోపేతం చేస్తాం. త్వరలోనే నగరంలో మరో డాప్లర్ వెదర్ రాడార్ రాబోతుంది. వెదర్ డాటాను విశ్లేషించేందుకు హైడ్రాలో ఒక టీంను ఏర్పాటు చేస్తున్నాం అని అన్నారు.

## ఇందిరానగర్ లో స్వచ్ఛ హైదరాబాద్

### హాజరైన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, నవంబర్ 28 (నిఘా న్యూస్):** అల్వాల్ డివిజన్ ఇందిరా నగర్ కమ్యూనిటీ హాల్లో స్వచ్ఛ హైదరాబాద్ జీరో వేస్ట్ బై 2027 కార్యక్రమం జరిగింది. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరైనారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించుకోవాలని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి తనను ముఖ్య అతిథిగా ఆహ్వానించినందుకు సంతోషంగా ఉందని, ఇలాంటి కార్యక్రమాలకు తనవంతు సహకారం ఎప్పటికీ ఉంటుందన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ నివారణపై అవగాహన పెరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరా నగర్ అధ్యక్షులు లక్ష్మణ్ రావు, అరుణ్ కుమార్, పెద్ది రమేష్, బ్రహ్మాచారీ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన కలెక్టర్



**నారాయణపేట, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ఊట్కూరు మండల కేంద్రంలోని గ్రామాలలో శనివారం నారాయణపేట జిల్లా కలెక్టర్ ఉట్కూరు మండలంలోని మల్లేపల్లి గ్రమంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంపీ ఓ పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ ఇళ్ల సర్వేలు పాల్గొనడం జరిగింది.

## ఎన్నికల ఇంచార్జికి బూత్ కమిటీల పత్రాలు అందజేత



**రామంతాపూర్, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** రామంతపూర్ డివిజన్ నూతన బూత్ అధ్యక్షుల కమిటీల పత్రాలను శనివారం జిల్లాఎన్నికల సహ ఇంఛార్జి రావుల బాలకృష్ణ గౌడ్ కు రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి, డివిజన్ అధ్యక్షులు బండారు వెంకట్రావు, డివిజన్ ఇంచార్జ్ ముత్తినేని జగదీష్ లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఆదేశానుసారం ఉప్పల్ నియోజకవర్గంలోనీ రామంతపూర్ డివిజన్ నూతన బూత్ అధ్యక్షుల కమిటీ పత్రాలను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అర్బన్ జిల్లా ఎన్నికల సహ ఇంచార్జ్ రావుల బాలకృష్ణ గౌడ్ కు రామంతపూర్ బూత్ కమిటీల నియామక పత్రాలను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, రామంతపూర్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శిలు సంకూరి కుమారస్వామి, ఉలుగొండ నారాయణదాసు, తదితరులు పాల్గొన్నారు.



మల్లాపూర్ డివిజన్ కు చెందిన కార్మిక సంఘం నాయకుడు మారుతీ రావు ఈసీఐఎల్ లోని జెనియ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఆయనను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

*-మల్లాపూర్, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):*

## మంచినీరు, డ్రైనేజీ సమస్యలపై కార్పొరేటర్ సమీక్ష



**నాచారం, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** మంచినీటి సమస్యలపై సమీక్ష నిర్వహించిన కార్పొరేటర్. నాచారం డివిజన్లోని వివిధ కాలనీలలో చాలా కాలంగా నెలకొన్న భూగర్భ డ్రైనేజీ సమస్యలను పరిష్కరించడానికి కొత్తగా భూగర్భ డ్రైనేజీ నిర్మాణం కోసం ప్రతిపాదనలు తయారు చేయాలని జలమండలి మేనేజర్ సిరాజ్ కు కార్పొరేటర్ శాంతి సూచించారు. అలాగే నాచారంలో దాదాపు 95 శాతం మంచినీటి సమస్యలు పరిష్కారమయ్యాయి మిగిలిన కొద్ది ప్రాంతాలలో పైప్ లైన్లు మార్చే అవసరం ఉండడంతో వాటి కూడా ప్రతిపాదనలు తయారు చేయించడం జరిగింది. అలాగే పూడిక తీసిన వెంటనే మట్టి కుప్పలు తొలగించాలని జలమండలి మేనేజర్ సిరాజ్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయి జన్ శేకర్ సివరేజ్ సూపర్వైజర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ డిక్లరేషన్ ను అమలు చేయాలి

- అంబేద్కర్ స్ఫూర్తితో హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం
- భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం




**హసన్‌పర్తి, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఉద్యమ స్ఫూర్తితో మన మంత హక్కులకై ఐక్యంగా ఉద్యమించాలని, బావి భారత రాజ్యాంగాన్ని రక్షించుకునే బాధ్యత మనపై ఉందని,రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ వరంగల్ డిక్లరేషన్ ను పకడ్బందీగా అమలు చేసి, భూమిలేని ఉపాధి హామీ,రైతు కూలీలకు ఏడాదికి 12 వేల ఆర్థిక సహాయం అందజేసే పథకాన్ని ప్రవేశపెట్టి విధి విధానాలను వెంటనే రూపొందించి అమలు చేయాలని డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్ కుమార్, ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం హసన్‌పర్తి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ హక్కుల విలువల పరిరక్షణ ఉద్యమంలో భాగంగా డిబిఎఫ్ మండల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రౌతు రమేష్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల హామీలో భాగంగా ప్రకటించిన వరంగల్ రైతు డిక్లరేషన్ లో భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు ఏడాదికి 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజెస్తామని హామీ ఇచ్చారని, మీరు అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజాపాలన కూలీల ఆర్థిక సహాయానికి దరఖాస్తులను స్వీకరించారని, రాష్ట్ర బడ్జెట్ లో 1200 కొట్లను సైతం కేటాయించారు. ఈ ఫథకం అమలుకు నేటికి మార్గదర్శకాలను విడుదల చేయలేదు. కాని గత పదేళ్ళుగా బిజెపి అధ్వర్యంలో ని కేంద్ర ప్రభుత్వం నిధులను తగ్గించడం, ఆన్ లైన్ హజరు, అధార్ బెసెడ్ పెమెంట్ పేరుతో ఉపాధి పథకాన్ని ఎత్తి వేయాడానికి చెస్తున్న కుట్రలో బాగంగా కూలీలకు సక్రమంగా పనులు కల్పించడం లేదు. కనుక వందరోజుల ప్రతిపాదికన ఆర్థిక సహాయం అందజెస్తే లక్షలాది మంది కూలీలు నష్టపొతారు. ఈ నేపథ్యంలో దళిత బహుజన ఫ్రంట్ నిర్ధిష్ట ప్రతిపాదనలను అందజేశారు. మండలంలోని గ్రామలలో ఉపాధి హామీ పనులను వెంటనే ప్రారంభించాలని యంపిడివో కార్యాలయంలోని యంపివోకి కూలీలతో కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, రాష్ట్ర నాయకురాలు బొ౹ర సంపూర్ణ, జిల్లా కార్యదర్శులు చుంచు నరేష్, మేకల అనిత,బౌతు రాధ,సీనియర్ నాయకులు పసుల దాసు,దోమ కొమరయ్య,చుంచు సదానందం, గాజుల రాజు,చుంచు సుందర్, ప్రశాంత్, నందిపాక సంపత్,అడెపు రమ,గోవింద్ అనిత,రజిత, మేనక, వసంత విజయ, రేణ, చిలకమ్మ, సాంబయ్య,తదితరులు పాల్గొన్నారు.

# విభజన హామీలను అమలు చేయించండి

- హామీలను అమలు చేయించండని బండి సంజయ్ ని కోరిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు
- కరీంనగర్ లో ఐఐఐటి ఏర్పాటు ఇంకెప్పుడు..?
- విభజన హామీల అమలు చేయడంలో కేంద్రం నిర్లక్ష్యం
- ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి



**కరీంనగర్, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** తెలంగాణ విభజన హామీలు అమలు చేయడంలో మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, కరీంనగర్ లో ట్రిబుల్ ఐటీ ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, విభజన హామీలు అమలు జరిగేలా కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి డిమాండ్ చేశారు. విభజన హామీ ప్రకారం పదేళ్లు దాటినా కరీంనగర్ లో ఐఐఐటి ఏర్పాటు కాలేదని, కరీంనగర్ జిల్లాకు రావాల్సిన ట్రిపుల్ ఐటీ గతంలో కర్ణాటక, రాయచూరుకు మంజూరు చేశారన్నారు. ఇప్పటికీ ఐఐఐటి మంజూరు చేయాలని, గతంలో కరీంనగర్ జిల్లాకు సైన్స్ సెంటర్, స్థలం కూడా మంజూరైనా నిర్మాణ పనులు ఇప్పటికీ ప్రారంభం కాలేదన్నారు. శాతవాహన యూనివర్సిటీకి న్యాక్ గుర్తింపు రాలేదన్నారు. శాతవాహన యూని వర్సిటీకి రూ.200 కోట్ల నిధులు తీసుకురావాలని, కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని విద్యార్థి, నిరుద్యోగ యువతకు విద్య, ఉపాధి అవకాశాలు స్థానికంగా దక్కేలా కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థలు, చిన్న, పెద్ద తరహా కంపెనీలు, పరిశ్రమలు కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఏర్పాటు అయ్యేలా కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవ తీసుకోవాలన్నారు. తెలంగాణ విభజన హామీల ప్రకారం తెలంగాణలో ప్రతి జిల్లాకో నవోదయ పాఠశాల, కేంద్రీయ విద్యాలయం, ఐఐఐటి, ఐఐఎం లాంటి అనేక ఉన్నత విద్యాసంస్థల కేటాయింపులు చేయాలని విభజన హామీ చట్టం చెప్పినప్పటికీ అమలు కాలేదన్నారు. విభజన హామీల అమలు జరిగేలా కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషి చేయాలని మణికంఠరెడ్డి డిమాండ్ చేశారు.

# మన్మోహన్ సింగ్ ఆశయాలను సాధిద్దాం

### గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్



**మల్లాపూర్, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** భారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలియచేస్తూ శుక్రవారం రాత్రి మల్లాపూర్ డివిజన్ అంబేద్కర్ చౌరస్తా వద్ద మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి కాంగ్రెస్ మల్లాపూర్ డివిజన్ శ్రేణులు కొవ్వత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆశయాలను సాధిద్దామని పేర్కొన్నారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. వివిధ హెరీదాలలో పని చేసిన మన్మోహన్ సింగ్ భారతదేశ ఆర్థిక సంస్కరణలు రూపొందించారని అన్నారు. పేద ప్రజల మనుగడ కోసం ఉపాధి హామీ పథకం, ఆహార భద్రత పథకాలు ప్రవేశపెట్టి విదేశీ వ్యాపార, వర్తక పెట్టుబడులను ఆకర్షించారని అన్నారు. భారతదేశ చరిత్రలోనే మొదటిసారిగా రుణమాఫీ పరిచయం చేసిన మహోన్నతుడు మన్మోహన్ సింగ్ అని అన్నారు. 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా మూడు కోట్ల మంది రైతులకు రూ. 72 వేల కోట్ల రుణమాఫీ మన్మోహన్ సింగ్ హయాంలోనే జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్ర విభజన అనుకూల పరిస్థితులను ఆలోచించి రాష్ట్ర విభజనకు ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పీజీ సుదర్శన్, సద్గుణ, శ్రీకాంత్ రెడ్డి, రాజు గౌడ్, రాజేష్, జోష్, జానీ బాయ్, శ్రీనివాస్, మైథిల్, సంపత్, వెంకటేష్, మహేష్, రఫిక్, పవన్, శ్రీను, అజీమ్, సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్తుడి అరెస్ట్




**నారాయణపేట, డిసెంబర 28 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా పరిధిలో అర్ధరాత్రి సమయంలో తాళాలు వేసి ఉన్న ఇండ్లనే టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్తుడిని నారాయణపేట జిల్లా పరిధిలో గత కొంతకాలంగా మరికల్ నారాయణపేట దామరగిద్ద నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్, మక్తల్, కోస్గి తది తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడిన నేరస్తునికి సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో డి.ఎస్.పి నల్లపు లింగయ్య పోలీస్ అధికారులతో కలిసి నిందితుని వివరాలు వెల్లడించారు. ఊట్కూరు మండల కేంద్రానికి చెందిన చాపల భాస్కర్ పాత నేరస్థుడు. ఇతను గతంలో మక్తల్, ఊట్కూరు, మద్దూరు తదితర ప్రాంతాల్లో రాత్రిపూట ఇంటి తాళాలు పలగగొట్టి సొమ్ము దొంగిలించిన దొంగతనం కేసులలో అరెస్ట్ కాబడి జైలుకు వెళ్ళినాడు. అదే క్రమంలో ఇతను గతంలో తన గొంతు కోసుకొని ఆత్మహత్య ప్రయత్నం చేశాడు. మహబూబ్నగర్ జైల్లో ఉండగా వైద్యం నిమిత్తం పోలీస్ ఎస్కార్ట్ తో మహబూబ్ నగర్ జనరల్ హాస్పిటల్ కి తీసుకెళ్లగా ఇతను మహబూబ్ నగర్ జనరల్ హాస్పిటల్ నుండి 2018 ఆగస్టు 10వ తారీఖున పోలీస్ ఎస్కార్ట్ నుంచి తప్పించుకున్నాడు. ఆ తర్వాత కొంతకాలం బెంగళూరులో ఉండి తిరిగి హైదరాబాద్ కు వచ్చి అక్కడ కాటేదాన్ ఏరియాలో కొంతకాలం కూలీ పని చేసి అక్కడి నుండి హైదరాబాదులోని చంపాపేట్ ఏరియాలో గల సరస్వతి నగర్ లో నివాసం ఉంటున్నాడు. ప్రస్తుతం అక్కడే నివసిస్తున్నాడు. అతను తన ఖర్చులకి డబ్బులు సరిపోక పోవడంతో తిరిగి గత రెండు సంవత్సరాలుగా దొంగతనాలు చేయడం మొదలుపెట్టి నారాయణపేట, మరికల్, మక్తల్, వికారాబాద్ జిల్లాలోని కొడంగల్, బొమ్రాస్పేట్, పరిగి ఏరియాలలో చాలా దొంగతనాలకు పాల్పడినాడు. అదే క్రమంలో శనివారం తెల్లవారు జామున మరికల్లో దొంగతనం చేయడానికి రాగా వాహనాల తనిఖీల్లో అనుమానాస్పదంగా కనిపిస్తే పట్టుకొని విచారించగా ఇతను నారాయణపేట, మరికల్, మక్తల్, కోస్గి కి సంబంధించిన దాదాపు 13 కేసులు రాత్రిపూట ఇంటి తాళాలు పగలగొట్టి దొంగతనాలు చేయడం జరిగింది. అని అట్టి దొంగతనాలకు సంబంధించి నిందితుని నుండి సుమారు 284 గ్రాముల బంగారం, 1400 గ్రాముల వెండి దొంగతనం చేయడానికి ఉపయోగించే ఒక ఐరన్ రాడ్ ను స్వాధీనం చేసుకొని నేరస్తుని రిమాండ్ కు తరలించారు.

# మన్మోహన్ సింగ్ కు తెలంగాణ ఎన్జీవోల నివాళి




**నాంపల్లి, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎం హుస్సేని జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కుమార్ తో కలిసి మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ మన్మోహన్ సింగ్ మరణం పై విచారం వ్యక్తం చేస్తూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ నేడు భారత దేశం ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించిందంటే దానికి కారణం స్వర్గీయ మన్మోహన్ సింగ్ తొంభయ్యవ దశకంలో వేసిన పునాదులని, అనుక్షణం దేశం కోసం పరితపించిన దేశభక్తుడని అన్నారు. మన్మోహన్ సింగ్ లాంటి మహామేధావి మరణం దేశాన్ని తీరని లోటని, అయన స్థానాన్ని భర్తీ చేయడం ఎవరివల్ల కాదని అన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా సహాధ్యక్షుడు కె ఆర్ రాజ్ కుమార్, ఉపాధ్యక్షుడు కుర్రాడి శ్రీనివాస్ సభ్యులు ఖాలెద్ అహ్మద్, వైదిక్ శస్త్ర, శ్రీ శ్రీధర్, ముఖీమ్ ఖురేషి, కేంద్ర సంఘం సభ్యులు శంకర్, ఉస్మానియా మెడికల్ కాలేజీ సభ్యులు ఎం ఏ రహీం, ఎన్ టి అధ్యక్షులు రాజు, ఎక్సయిజ్ సభ్యులు కృష్ణ, గ్రంధాలయ సంస్థ సభ్యులు అయోధ్య, వర ప్రసాద్, మహేందర్, సుఖేష్ తదితరులు, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ సభ్యులు నజీర్ పి ఆర్ ఓ జహంగీర్, ఏ పి ఆర్ ఓ మహమ్మద్ వహీద్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## ఓటమిని విలువైన పాఠంగా చూడాలి

### విజయం కోసం ప్రేరణ పొందండి పేరుతో మోటివేషనల్ సెమినార్

### కిమ్స్ హాస్పిటల్ కార్డియాలజిస్టు డాక్టర్ జీవాని



**హైదరాబాద్, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** ఓటమిని విలువైన పాఠంగా చూడాలని కిమ్స్ హాస్పిటల్ సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ జీవాని అన్నారు. ఈ మేరకు శనివారం మహిళా దక్షత సమితి విద్యాసంస్థల ఆధ్వర్యంలో గంగారాంలోని తమ ప్రాంగణంలో 'విజయం కోసం ప్రేరణ పొందండి' పేరుతో ఒక మోటివేషనల్ సెమినార్ నిర్వహించారు. ఈ సదస్సులో డా.జీవాని మాట్లాడుతూ థామస్ ఆల్వా ఎడిసన్, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వంటి దిగ్గజాల నుంచి స్ఫూర్తి తీసుకోవాలన్నారు. ఓటమిని ఓటమిగా కాకుండా స్థితిస్థాపకత, సృజనాత్మకతలో విలువైన పాఠంగా చూడాలని విద్యార్థుల పిలుపునిచ్చారు. గౌరవ అతిథులుగా అసెంట్ కన్సల్టింగ్ అబ్రాడ్ స్టడీస్ ఫౌండర్, పార్టనర్ పూనం యార్లగడ్డ, సీనియర్ చార్టర్డ్ అకౌంటెంట్, ఫైనాన్షియల్ కన్సల్టెంట్ వివిఎస్.గణేష్, పారిశ్రామికవేత్త, దాత సతీష్ కుమార్ సంఘీ హాజరై ప్రసంగించిన ఈ కార్యక్రమంలో మహిళా దక్షత సమితి విద్యాసంస్థల అధ్యక్షురాలు డాక్టర్ సరోజ్ బజాజ్ ఈ అతిథులకు సాదర స్వాగతం పలికారు.

## భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభం



**తూప్రాన్, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** తూప్రాన్ పురపాలక సంఘం, జాతీయ రహదారిపై ఇరుకైన డ్రైనేజీ ఉండడం వలన మురికి నీరు వెళ్లక తీవ్ర ఇబ్బందులకు గురి కావడం జరుగుతుంది, దీని దృష్ట్యా పాత డ్రైనేజీని పూర్తిగా తొలగించి ప్రజల సౌకర్యార్థం నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేపట్టడం జరిగింది. తూప్రాన్ మున్సిపల్ చైర్పర్సన్ మామిండ్ల జ్యోతి ముదిరాజ్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న డ్రైనేజీ పనులను పర్యావేక్షించి పరిశీలించారు. ఇందులో కాంగ్రెస్ నాయకులు మమిళ్ళ కృష్ణ, 6వ వార్డు కౌన్సిలర్ పల్లెర్ల జ్యోతి ఏఈ శ్రీకాంత్ మున్సిపల్ సిబ్బంది కాలనీ వాసులు పాల్గొన్నారు.


## రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కు సన్మానం



**జగ్గంపేట, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన కొత్త కొండబాబుకు శుభాకాంక్షలు వెల్లువ కొనసాగుతూనే ఉంది. శనివారం స్థానిక మెయిన్ రోడ్ లోగల న్యూ బాలాజీ జ్యువెలర్స్ షాపు వద్ద రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండ బాబు) ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సోషల్ మీడియా చైర్మెన్, ర్యాలీ ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు మానేపల్లి శ్రీనివాసరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త కొండబాబును ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశు ్యలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్, జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఏ పదవి ఇస్తే ఆ పదవికి వన్నెతెచ్చే నాయకుడు కొండబాబు అని ఆయన పలు సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేస్తూ ఉంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం జాయింట్ సెక్రెటరీ మానేపల్లి వీర్రాజు గుప్తా, మానేపల్లి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## భగవద్గీత శ్లోకాలు భక్తి భావన మేధస్సును పెంపొందిస్తాయి

### సంయుక్త స్కూల్ ప్రిన్సిపల్ సంతోష్



**సంగారెడ్డి, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** భారత సాంస్కృతిక విలువలను విద్యార్థులకు చిన్న వయసులోనే అలవాటు చేసుకోవాలని, భగవద్గీత శ్లోకాలను నేర్చుకోవడం ద్వారా మానసిక ఆరోగ్యం మేధస్సు అభివృద్ధి చెందుతుందని సంయుక్త స్కూల్ ప్రిన్సిపల్ సంతోష్ అన్నారు. శనివారం కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామం సంయుక్త స్కూల్లో భగవద్గీత శ్లోక పోటీలు పాఠశాల అధ్వర్యంలో నిర్వహించారు. ఈ పాటిలు చిన్నారుల ప్రతిభ ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని తెలిపారు. ఈ పోటీల్లో 2వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులు అధికంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బాల సారస్వతి చంద్రమోహన్ కర్మ జడ్జీలుగా వ్యవహరించారు. విద్యార్థులు అద్భుతంగా గీత శ్లోకాలను పఠనం అందరినీ ఆకర్షించాయన్నారు. శ్లోకాల పఠనం ద్వారా భక్తి భావన, భారతీయ సాంస్కృతిక విలువల పట్ల ప్రేమ, గౌరవం పెరుగుతాయని పేర్కొన్నారు. "భగవద్గీత శ్లోకాలు విద్యార్థుల్లో జీవన విలువలు సామర్థ్యాన్ని పెంపొందిస్తా యన్నారు. గీత కార్యక్రమాలు వారి మానసిక ఆలోచనలను ప్రోత్సహించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు డైరెక్టర్ రితేష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# పోచారంలో మూడు కంప్రెషర్ ట్రాక్టర్ల చోరి

## ఆచూకీ కోసం వెతుకుతున్న పోలీసులు



**ఘట్ కేసర్, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మూడు కంప్రెసర్ ట్రాక్టర్లు చోరికి గురైనట్లు ఫిర్యాదులు వచ్చినట్లు సీఐ రాజు తెలిపారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ లక్ష్మీనరసింహ కాలనీలో నివసిస్తున్న వద్దిరాజుల కంప్రెషర్ ట్రాక్టర్లను గుర్తుతెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి దొంగిలించారని స్థానిక పోలీస్ స్టేషన్ లో బాధితులు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. అందులో రెండు లభ్యం కాగా మరో ఒకటి దొరకాల్సి ఉందని దానికోసం గాలింపు చర్యలు చేపట్టామని వారు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సీఐ రాజు తెలిపారు.

# ఎక్సైజ్ శాఖలో వాహనాల వేలం

## వాహనాల వేలం ద్వారా సుమారు ఆరు లక్షల ఆదాయం



**మల్కాజిగిరి, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి ఎక్సైజ్ స్టేషన్‌లో వేరు వేరు ఎన్డీపీఎస్ కేసులలో పట్టుబడ్డ 5 ద్విచక్రవాహనాలకు వేలం పాట నిర్వహించారు. శనివారం మల్కాజిగిరి డిపిఈఓ సూచనల మేరకు ఏఈఎస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ వేలం పాటలో మొత్తం 7 వాహనాలు అమ్ముడు పోవడం జరిగింది. ఈ వాహనాల వేలం ద్వార వచ్చిన మొత్తం. 5,86,460. రూపాయలుగా ఎక్సయిజ్ అధికారులు పేర్కొన్నారు.

# మృతుని కుటుంబానికి ఐదు లక్షల బీమా అందజేత

## ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ సభ్యులు




**పెద్ద శంకరంపేట, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** శంకరంపేట మల్కాపూర్ మాజి జడ్పీటీసీ విజయ రామరాజు గుండె సంబంధిత వ్యాధితో ఇటీవల మరణించడం జరిగింది. మరణానంతరం విజయరామరాజు నామిని అయిన అతని భార్య సునీతకు అల్వాల్ ఎస్బిఐ లైఫ్ బ్రాంచ్ మేనేజర్ భాస్కర్ బోండల, అక్కపల్లి హేమలత ఆధ్వర్యంలో ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ నందు విజయరామరాజు కూతురు మధుర పేరుపైన స్మార్ట్ స్కాలర్ చిల్డ్రన్స్ పాలసీ ద్వారా డెత్ క్లెయిమ్ ఐదు లక్షలు అందించడం జరిగింది, డెత్ క్లైమ్ తో పాటు పాలసీ కొనసాగింపబడుతుంది. మిగతా ప్రీమియం అమౌంటు బ్యాంకు చెల్లిస్తుంది. మెచ్యూరిటీ అమౌంటు పాలసీ పూర్తయిన తర్వాత కుటుంబ సభ్యులకు అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో నామినీ సునీత మాట్లాడుతూ ఎస్బిఐ లైఫ్ ఈ పాలసీ కట్టడం ద్వారా మా కుటుంబం రోడ్డు మీద పడకుండా మమ్మల్ని కాపాడిందని తను ఎంతో బాధతో తన భర్తను తలుచుకుంది. ఎవ్వరు లేని సమయంలో తన కుటుంబానికి భరోసా ఇచ్చేది కేవలం బీమా మాత్రమే అని ప్రస్తుతం ఉన్న ఈ సమాజంలో ప్రతి ఒక్కరు బీమా చేసుకొని ధీమాగా ఉండండని విజ్ఞప్తి చేశారు.

# గ్రేస్ సర్వీస్ సొసైటి సేవలు అభినంద నీయం

## కార్పొరేటర్ ప్రేమ్ కుమార్




**మల్కాజిగిరి, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ ఈస్ట్ ఆనంద్ డివిజన్ సంజయ్ గాంధీనగర్ లో ఖమ్మం చెందిన గ్రేస్ సర్వీస్ సొసైటి సంస్థ వారు పేదలకు రైస్ బ్యాగ్, బ్లాంకెట్స్, దుస్తులు పంపిణి చేశారు. గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ అధ్యక్షుడు జాకోబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని 100 లెప్రసీ బాధిత కుటుంబాలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమేష్ సింగ్, కిషోర్,బాలయ్య, వెంకటయ్య, చంద్రయ్య, వీరయ్య, అబ్దుల్ మజీద్,మధు,రఘు,తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికను డంపింగ్ యార్డ్ గా మార్చారు

## వెంటనే స్పందించి..?

## చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి నియోజక వర్గం మచ్చ బొల్లారం మోతులకుంట చెరువు సమీపం సర్వే నెంబర్ 198, 199 లోని హిందూ శ్మశానవాటికను అల్వాల్ మున్సిపల్ శాఖ వారు పూర్తిగా డంపింగ్ యార్డు గా మార్చారని మచ్చ బొల్లారం డివిజన్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి %శ్రీ%ని కలిసి ఫిర్యాదు చేశారు. సమస్యను ఆయనకు వివరించారు. చెత్త డంపు చేయడం కారణంగా చుట్టు ప్రక్కన గల 50 కాలనీల ప్రజలు ఆరోగ్య పరమైన సమస్యలు ఎదుర్కుంటున్నారని తెలిపారు. ఆ ప్రాంతం మొత్తం కాలుష్య బరితంగా మారిందని, అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోకుండా హిందూ శ్మశానవాటికను డంపింగ్ యార్డుగా మార్చి హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని చెప్పారు. ఈ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే ను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రజల ఆరోగ్యం దృష్ట్యా వెంటనే సంబంధిత అల్వాల్ ఎఎంహెచ్ఓ రజనీ, రాంకీ కి సంబంధించిన ఇన్చార్జి నజీమ్, సురేందర్ రెడ్డి లతో మాట్లాడి తక్షణమే డంపింగ్ యార్డు ప్రాంతానికి రావాలని తాను కూడా రెసిడెంట్స్ వెల్ఫేర్ అసనియేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులను తీసుకొని వస్తున్నానని ఆదేశించారు. అనంతరం స్థానికులు బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే డంపింగ్ యార్డు చేరుకున్నారు. అక్కడి పరిస్థితులను పరిశీలించారు. డంపింగ్ యార్డులోని చెత్తను ప్రాసెస్ చేసి ఇక్కడి నుండి తరలించాలని ఎఎంఓహెచ్ రజనీ సిబ్బందిని ఆదేశించారు. ప్రజారోగ్యం దృష్టిలో పెట్టుకొని అధికారులు పనిచేయాలని అన్నారు. అదేవిధంగా డంపింగ్ యార్డులో ఒక్క రోజుకంటే ఎక్కువ సమయం చెత్త నిలువ ఉండరాదని, వీలయినంత త్వరగా చెత్తను ప్రాసెస్ చేసి తరలించాలని రాంకీ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. మరో రెండు రోజుల తర్వాత తానే స్వయంగా డంపింగ్ యార్డుకు వచ్చి పరిశీలిస్తానని పరిస్థితి మారకుంటే స్థానిక ప్రజలతో కలిసి అల్వాల్ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నాకు దిగడం ఖాయమని ఎమ్మెల్యే హెచ్చరించారు. అడిగిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డికి కాలనీల అసోసియేషన్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. సమస్యను తెలుసుకున్న వెంటనే పరిష్కారం కోసం కృషి చేయాలనే నాయకుడు మాకు ఎమ్మెల్యే గా ఉండటం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో 48 కాలనీల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, డిల్లి పరమేశ్, శోభన్ బాబు మల్లేష్ గౌడ్ యాదగిరి గౌడ్ ప్రశాంత్ నరేష్, జావేద్ తదితరులు ఉన్నారు.

# మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు

## ప్రతి మహిళ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి: జాతీయ మహిళా కమిషన్




**శ్రీకాళహస్తి, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా జడ్జ్ ఆదేశాల మేరకు జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ, జాతీయ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో విధాన్ సే సమాధాన్ కార్యక్రమంలో భాగంగా కేవీపీ పురం మండలం ఎంపీడీవో కార్యాలయంలోని వెలుగు కార్యాలయంలో మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీరామ్,దేవి అరుణ్, ఏపిఎం చంద్రకళ, కెవిపి పురం ఎంపీడీవో రాధా, కోర్టు సిబ్బంది, పారా లీగల్ వాలంటరీలు పాల్గొన్నారు. న్యాయవాదులు కేవీపీ పురం ఎంపీడీవో మహిళలకు పెన్ను పుస్తకం బ్యాగు లాంటి కిట్లు అందించారు. న్యాయవాదులు మాట్లాడుతూ ప్రతి మహిళ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే స్త్రీలపై వివక్ష అఘాయిత్యాలను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. తల్లిదండ్రులు ఆడపిల్లలకు భావవ్యక్తీకరణ స్వేచ్ఛ నిచ్చి అండగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు దిశా యాప్ కలిగి ఉండాలని తెలిపారు. మహిళలపై భౌతిక, మానసిక హింసకు సమాజంలో ఉన్న మూడ నమ్మకాలే కారణమన్నారు. లింగ వివక్షపై సమాజంలో సమూల మార్పు వచ్చేందుకు కృషి చేయాలి అన్నారు. అలాగే చిన్నప్పటినుండే ఇంట్లోనే మగ ఆడపిల్లలపై వ్యత్యాసం చూపడం మానుకోవాలని తెలిపారు. అలాగే మహిళలకు సమానమైన పని- సమానమైన వేతనం ఇవ్వాలని తెలిపారు. చిన్న పిల్లలు, మహిళల అక్రమ రవాణా ఎక్కువగా ఉండటం వల్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సందేహాలు ఉంటే 15100 ఈ నెంబర్ కి కాల్ చేసి తెలుసు కోవాలని కోరారు.

# 95 లక్షల బీమా అందజేసిన ఎంపీ రఘురాం రెడ్డి







## టాటా సంస్థ సేవలను కొనియాడిన రామ సహాయం

**ఖమ్మం/వైరా, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** వైరాకు చెందిన చెరుకుపల్లి సీతయ్య అనే ఓ ప్రైవేటు చిరుద్యోగి అక్టోబర్ నెలలో తన ఇంటి వద్ద ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై.. చనిపోగా అతడి కుటుంబానికి టాటా ఏఐయూ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన బీమా చెక్కును ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. జెడ్పీ సెంటర్లో గల టాటా ఏఐయూ కార్యాలయానికి ఎంపీ రఘురాం రెడ్డి శనివారం వెళ్లి కంపెనీ ఉద్యోగులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తో కలిసి రూ.95 లక్షల చెక్కును మృతుడి భార్య చెరుకుపల్లి శైలజకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ,టాటా కంపెనీ వారు ఇంత పెద్ద మొత్తంలో బీమా అందించి బాధిత కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమని అన్నారు. రతన్ టాటాకు ఎంపీ నివాళి ప్రముఖ వ్యాపార దిగ్గజం రతన్ టాటా జయంతి సందర్భంగా టాటా ఏఐయూ ఆఫీసులో టాటా చిత్రపటానికి ఎంపీ రామసహాయం పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రఘురాం రెడ్డి మాట్లాడుతూ టాటా సంస్థ అంటే, ప్రజలకు ఎనలేని నమ్మకం అని అన్నారు. వ్యాపారం, దాతృత్వంలో సాటి లేరని తెలిపారు. టాటా ట్రస్ట్ ద్వారా. దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఇదే నమ్మకాన్ని, వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఉద్యోగులను కోరారు. ఈ కార్యక్రమంలో టాటా ఏఐయూ ఉన్నతాధికారి సురభి ముకుంద రామ, కాంగ్రెస్ నాయకులు స్ఫూర్తి ఓం రాధాకృష్ణ,ఇతర అధికారులు, ఉద్యోగులు శ్వేత, వి.వినోద్ కుమార్, దేవరపు రమేష్, ఉప్పలయ్య, వరప్రసాద్, నాగేందర్ రెడ్డి, కే.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాలను బలపరచండి



## సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**వైరా, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** ప్రజల పక్షాన పోరాడుతున్న సిపిఐ(ఎం) పార్టీ ప్రజా ఉద్యమాలను ప్రజలు, శ్రేయోభిలాషులు బలపరిచి అన్ని విధాలుగా పార్టీ విస్తరణకు సహకరించాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు కోరారు. శనివారం సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సమావేశం వైరా బోడెపూడి వెంకటేశ్వరరావు భవనంలో తాళ్లపల్లి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి నున్నా నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వైరా నియోజకవర్గం పరిధిలో ప్రజా సమస్యలపై పోడు రైతులు, కార్మికులు, మహిళలు అన్ని వర్గాల ప్రజల పక్షాన సిపిఎం పోరాడిందని చెప్పారు. భవిష్యత్తు ఉద్యమ పోరాటాలు కోసం ప్రజలు అన్ని విధాలుగా సిపిఎం పార్టీకి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జనవరి మూడో వారంలో జరిగే పార్టీ రాష్ట్ర మహాసభల విజయవంతం కోసం అందరూ సహకరించాలని కోరారు. అనంతరం సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజల సమస్యలు ముఖ్యమైన వాటిపై పోరాటాల రూపకల్పన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జనవరి మొదటి వారం నుంచి డివిజన్ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని ప్రజలు ఆదరించాలని కోరారు. కార్యక్రమ రూపకల్పన కోసం జనవరి రెండవ తేదీన వైరా డివిజన్ పార్టీ శ్రేణులతో వర్క్ షాప్ ఏన్కూరు మండల కేంద్రంలో జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, కొండబోయిన నాగేశ్వరావు, దుగ్గి కృష్ణ, పార్టీ మండలాల కార్యదర్శులు చింతనిప్పు చలపతిరావు, దొంతబోయిన నాగేశ్వరావు, చెరుకుమల్లి కుటుంబరావు, కే.నరేంద్ర, బాణాల శ్రీనివాసరావు, అంబటి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి సబితా రెడ్డిని, శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదన చారీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి ఆయనను శాలువాతో సత్కరించి పూల బొకేను అందజేశారు. ఆయనతో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, బడంగ్పేట్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, కార్పొరేటర్లు బొక్క రాజేందర్ రెడ్డి, ధనలక్ష్మి రాజ్ కుమార్, నాయకులు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

*-బాలాపూర్, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):*

# మద్దూరు పోలీసు స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పి





**నారాయణపేట, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** నారాయణపేట సబ్ డివిజనల్ పోలీస్ అధికారి నల్లపు లింగయ్య వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం మద్దూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖి చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. మొదటగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, పోలీస్ సిబ్బంది పరేడ్ ను వీక్షించారు. పోలీసు సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిదిలో నమోదైన కేసులకు సబంధించిన ఫైళ్లను, రికార్డులను పరిశీలించి పెండింగ్ లో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు సాంకేతికత పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఫంక్షనల్ వర్టికల్స్ పై సిబ్బందికి పలు సూచనలు చేశారు. తదుపరి సిబ్బందితో మాట్లాడుతూ పోలీసులు ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వహించాలని, మంచి క్రమ శిక్షణ కలిగియుండి సమయపాలన పాటించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ యూనిఫామ్ నీట్ టర్నవుట్ కలిగి ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని, వారు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం పొందేలా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ ఎస్సై రామ్ లాల్, పోలీస్ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# బాపూనగర్ లో కార్పొరేటర్ పర్యటన



**అంబర్ పేట, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** అంబర్ పేట డివిజన్ లోని బాపూనగర్ లో శనివారం డివిజన్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తీ ప్రజలతో కలిసి నూతనంగా వేయనున్న రోడ్డు పనులను పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ బస్తీలో నూతన సీసీ రోడ్డు వేయనున్నందున ప్రజలు ముందుగా పాడైపోయిన డ్రైనేజ్ పైప్ లైన్ లను మార్చుకోవాల్సిందిగా సూచించారు. బాపునగర్ లో రోడ్డు ప్రమాదాలు నివారించడం కోసం స్పీడ్ బ్రేకర్లను, రోడ్డు ప్యాచ్ వర్క్ పనులను కార్పొరేటర్ చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బస్తీ ప్రజలు,వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ, వివిధ పార్టీల నాయకులు దయాకర్ యాదవ్,మహేష్ ముదిరాజ్,వేణు ముదిరాజ్, ముజ్జు,ముస్తఫా,ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# మటన్ వ్యాపారి మూసా భాయ్ ఆకస్మిక మృతి



**అంబర్ పేట, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** అంబర్ పేట గోల్నాకకు చెందిన ప్రముఖ మటన్ వ్యాపారి మూసా భాయ్ శనివారం ఉదయం మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మూసా భాయ్ నిద్రలోనే కనుమూశారు. గత 60 ఏళ్లుగా మూసా భాయ్ గోల్నాక మామాకీ మండి ఎదురుగా మాంసం దుకాణాన్ని నడుపుతున్నారు. గత కొన్ని ఏళ్లుగా అందరికీ సుపరిచితుడైన మూసా బాయ్ నాణ్యమైన మేక మటన్ విక్రయిస్తారని పేరు ఉండడంతో నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి మాంసప్రియులు ఇక్కడికి వచ్చి మాంసాన్ని కొనుగోలు చేస్తుంటారు. మూసా భాయ్ అంత్యక్రియలు ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటకు జోహార్ నమాజ్ లో నింబోలి అడ్డా టక్కిజైల్ ముస్లిం స్మశాన వాటికలో నిర్వహించనున్నట్లు ఆయన కుమారుడు ఆజం తెలిపారు. మూసా భాయ్ ఆకస్మిక మృతి పట్ల వివిధ పార్టీల నాయకులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలియజేశారు.

# జిల్లెలగూడలో వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ఆవిష్కరణ

**● హాజరైన ఎమ్మెల్యే సబితా రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మధుసూదనా చారి**

**బాలాపూర్, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెల గూడ చందన చెరువు కట్టపై జగద్గురువు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ఆవిష్కరణ శనివారం బ్రహ్మంగారి మఠం వారి వంశ వారసుడు ఎనిమిదవ తరం వారసులు వీరభద్ర స్వాములవారి కర కమలములచే నిర్వహించారు. విగ్రహ కమిటీ అధ్యక్షులు కార్పొరేటర్ పసునూరి భిక్షపతి చారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,



చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రాష్ట్ర మాజీ స్పీకర్ మధుసూదనా చారి, పట్టణ మౌలిక అభివృద్ధి సంస్థ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, మాజీ బీసీ జాతీయ సభ్యులు ఆచారిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్ర స్వామి సుమారు నాలుగు వందల సంవత్సరాల క్రితమే ప్రపంచంలో జరుగబోయే వింతలను కాలజ్ఞానంలో పొందుపరిచిన మహానుభావడని అన్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన సిద్దప్పను శిష్యునిగా చేర్చుకొని, గరిమిరెడ్డి అచ్చమాంబ రెడ్డి దంపతులకు కాలజ్ఞానాన్ని బోధించి, అన్ని కులాలు సమానమేనని ఆనాడే తెలియజేసిన మహానుభావుడని అన్నారు. పార్టీల కతీతంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ప్రముఖులు బీజేపీ రాష్ట్ర నాయకులు అందేల శ్రీరాములు యాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి, మీర్పేట్ మేయర్ దుర్గ దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి, బడంగ్పేట్ మేయర్ చిగురింత పారిజాత రెడ్డి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, మీర్పేట్ కమిషనర్ జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 3న.. మాదిగల మండే గుండె చప్పుడు

**తూప్రాన్, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** ఈనెల 30న నర్సాపూర్ లో జరగబోయే ఉమ్మడి మెదక్ జిల్లాల విస్తృత స్థాయి సమావేశాలను విజయవంతం చేయలని మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. మహా జననేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ముఖ్య అతిథులుగా మెదక్ జిల్లా ఇన్చార్జ్ కళాకారుడు డప్పుల రమేష్ మాదిగ మెదక్ జిల్లా ఇన్చార్జిగా ఎంఎస్పి నాయకులు కోళ్ల శివ మాదిగ హాజరుకానున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని ప్రధాన నాయకత్వం ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర జాతీయ నాయకులు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల సీనియర్ జూనియర్ నాయకత్వం, మండల, గ్రామస్థాయి, ప్రతి కార్యకర్త ఆసక్తి గల యువతీ యువకులు తోపాటు స్టూడెంట్స్ ప్రతి ఒక్కరూ ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేయ వలసిందిగా ఎమ్మార్పీఎస్ సభ్యులు తెలిపారు. ఏబిసిడి ఎస్సీ వర్గీకరణ సాధించుకునే దిశలో ప్రతి ఒక మాదిగ బిడ్డ తనవంతు బాధ్యతను నిర్వర్తించాలని అన్నారు. ఫిబ్రవరి 3న జరగబోయే మాదిగల మండే గుండె చప్పుడును వేయి గొంతుల లక్ష డప్పుల భారీ ప్రదర్శన కవాతును విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పాకాల లో రతన్ టాటా సేవా అవార్డుల ప్రధానం



**చంద్రగిరి, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం దామలచెరువు పంచాయతీ పత్తిపాటివారిపల్లి మహాప్రస్థానా ట్రస్ట్ ఆధ్వర్యంలో రతన్ టాటా జయంతి సందర్భంగా సేవలందించిన వారికి శనివారం రతన్ టాటా ఉత్తమ సేవ అవార్డులను ప్రధానం చేశారు.రతన్ టాటా జయంతి సందర్భంగా మహా ప్రస్థాన ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండు నిమిషాలు మౌనం పాటించారు.అంకితభావంతో ప్రజాసేవ చేసిన వారికి,వివిధ శాఖలో పనిచేస్తున్న అధికారులకు,ఉత్తమ సేవలు అందించిన ప్రతాప్ రెడ్డికి మహాప్రస్థాన ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారి బాబ్జి చేతులు మీదుగా శాలువా కప్పి,రతన్ టాటా ఉత్తమ సేవా అవార్డును ప్రధానం చేశారు. ఆయన జయంతి సందర్భంగా మహాప్రస్థానా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రజా సేవలు అందించిన వారికి రతన్ టాటా ఉత్తమ సేవా అవార్డ్స్ ప్రధానం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నేషనల్ హైవే డివిజన్ ఇంజనీర్ సత్యమూర్తి,జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ కె.వి.రాఘవులు,డిస్టిక్ సోషల్ వెల్ఫేర్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్,దామలచెరువు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ నాగూర్ భాషా ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువు ఆటల్లో రాణించాలి

**సెయింట్ జార్జెస్ స్కూల్ చైర్మన్ మహమ్మద్ ఇస్మాయిల్**

**బాలాపూర్, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** సెయింట్ జార్జ్ స్కూల్ లో లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ కొత్తపేట జిల్లా 320–డీ ఆధ్వర్యంలో ఈ నెల ప్రపంచ మాథమాటిక్స్ డే సందర్భంగా వ్యాస రచన పోటీలు, ఆటల పోటీలలో గెలుపొందిన ఉత్తమ ప్రథమ ,ద్వితీయ, విజేతలకు విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్స్, మెడల్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ లయన్ డాక్టర్ బి విజయ్ రంగ, లయన్ సైకం రేణుక రెడ్డి జోన్ చైర్మన్, లయన్ మొహమ్మద్ ఇస్మాయిల్ పాఠశాల చైర్మన్ మొహమ్మద్ నయాజ్ పాల్గొని బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా లయన్ విజయ్ రంగ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలలో భాగంగా ప్రతినెల జిల్లా గవర్నర్ లయన్ నగేష్ ప్రోత్సాహంతో ఆరోగ్య శిభిరాలు, మానసిక వ్యక్తిత్వ వికాస అవగాహన కార్యక్రమాలు ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా



తీసుకున్న మత్తు డ్రగ్స్, గంజాయివంటి చెడు అలవాట్ల నుండి దూరం చేస్తూ యువతకు స్కిల్ డెవలప్మెంట్ సదస్సులు నిర్వర్తిస్తూ, ఇకముందు ఇలాంటి అవగాహన సదస్సులను యువతకి, విద్యార్థులకి తమవంతు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఏళ్ళ బాల్ రెడ్డి చేతులమీదుగా లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి నిరుపేద కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించి వారికి అండగా ఉండడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని బాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

*-ముస్తాబాద్, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):*

# ఘనంగా అయ్యప్ప పడిపూజ

**బాలాపూర్, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ మిథిలానగర్ కాలనీలో శ్రీరస్తు కన్వెన్షన్ హాల్ లో 16వ డివిజన్ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ 25వ సంవత్సర శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి మహేశ్వరం ఎమ్మెల్యే రాష్ట్ర మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ ఎనుగుల అనీల్ కుమార్ యాదవ్ ముద్రించిన 2025 క్యాలెండర్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు సిద్దాల లార్డ్స్ బీరప్ప, దోమలపల్లి ధనలక్ష్మి రాజ్ కుమార్, సిద్దాల పద్మ అంజయ్య, రాష్ట్ర బంజారా సంఘం నాయకులు ముడావత్ దీప్ లాల్ చౌహన్ జిల్లెలగూడ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు ఎనుగుల అనిత అనిల్ కుమార్ యాదవ్, మీర్ పేట్ బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ అర్కల కామేష్ రెడ్డి, తుక్కుగూడ మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జల్లెల లక్ష్మయ్య



యాదవ్, టెంపుల్ డైరెక్టర్ మేకల యాదగిరి, బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, మహేశ్వరం నియోజకవర్గ అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు మేకల కృష్ణ యాదవ్, నవీన్ పిల్లై గురు స్వామి, కిరణ్ రాజ్ గురుస్వామి, అయ్యప్పస్వామి దీక్షా స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీకి నివాళు లర్పించిన సిపిఎం



**వలిగొండ, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజు పల్లి గ్రామానికి చెందిన మాజీ సిపిఎం నాయకులు మాజీ ఎంపిటీసీ (కాంగ్రెస్ నాయకులు) నీలం బాబురావు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కమిటి సభ్యులు గాజుల ఆంజనేయులు, గ్రామ శాఖ కార్యదర్శి ఏనుగుల నరసింహ, నాయకులు గాజుల మల్లయ్య, సలిగంజి నరసింహ, సలిగంజి వెంకటేశం, రుద్రపల్లి లింగయ్య, సలిగంజి రాజయ్య, రుద్రపల్లి రామలింగం, సలిగంజి మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హరి హరపుత్ర అయ్యప్ప స్వామి ఊరేగింపు




**ఉప్పల్, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** స్వామి శరణం అయ్యప్పా, శరణం శరణం అయ్యప్పా అంటూ అయ్యప్పస్వాములు చేసిన భజన శరణు ఘోషలతో ఉప్పల్ సౌత్ స్వరూప్ నగర్ కాలనీ పరిసర ప్రాంతాలన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి అంబారీ ఊరేగింపు శుక్రవారం రాత్రి టి.రమణ గురుస్వామి సన్నిధాన స్వాముల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. శివం మోటార్స్ వద్ద స్వాగత వేదిక ఏర్పాటు చేసి అంబారీ ఊరేగింపుకు అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు భజన చేస్తూ స్వాగతం పలికారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంగళ హారతులతో స్వాగతించారు. స్వాములకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు ఏ.శ్రీనివాసులు కే.బ్రహ్మయ్య, ఆర్ మాధవ్ ఎం.సురేష్ ఎం.సుబ్బారావు నరసింహ సీతారామయ్య వెంకటసుబ్బయ్య హెచ్.వి సుబ్బారావు జి.శ్రీనివాస్ రెడ్డి లతోపాటు పెద్ద ఎత్తున గురు స్వాములు పాల్గొన్నారు.

# మానేరు కాలువలో చెత్తను తొలగించండి



**ముస్తాబాద్, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి రైతులతో కలిసి మానేరు కాలువలో పేరుకుపోయి ఉన్న చెత్త, తుంగ, తీగ నిండి ఉండడంతో కాలువ ద్వారా వస్తున్న నీరు ఆగుతున్న పరిస్థితిని పరిశీలించి వెంటనే ఈ చెత్తను తొలగించాలని ఇరిగేషన్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ మానేరు కాలువ ద్వారా ముస్తాబాద్ మండలానికి నీటిని వదిలినామని అధికారులు చెప్తున్నా నీళ్లు మాత్రం తక్కువ స్థాయిలో వస్తున్నాయని మళ్ళీ ముస్తాబాద్ పట్టణంలో ఉన్న 18 నెంబర్ గేటు వరకు మాత్రమే అధికారులు నీటిని అందిస్తామని అనడం దారుణమని పేర్కొన్నారు. పుష్కలంగా కాలమైనప్పటికీ మానేరులో రెండు గజాల నీరు తక్కువ ఉన్నాయని సాకు చెప్పడం ఆయకట్టు చివరి వరకు ఉన్న రైతులకు నీళ్లు వదలమని అనడం సరైంది కాదని వెల్లడించారు. గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ కాలేశ్వరం ద్వారా మల్లన్న సాగర్ కు నీళ్లు తెచ్చే క్రమంలో కాలువ ద్వారా మానేరును కూడా ఎండాకాలంలో నిండుగా నింపి మత్తడి దుంపించిన చరిత్ర ఉన్నదని, గత ప్రభుత్వం యాసంగి పంటకు ముస్తాబాద్ మండలంలోని చివరి ఆయకట్టు వరకు ఏ రకంగా నీళు అందించిందో అదేవిధంగా రైతులందరికీ నీళ్లు అందించాలని, కాలమైనందున కాలువలు విడుస్తారని నమ్మకంతో రైతులు తుకాలు పోసుకొని కాలువ నీళ్ల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. తీరా సమయానికి వాళ్లకు నీళ్ళురాకుంటే రైతులంతా రోడ్డున పడే పరిస్థితి వస్తుందని ప్రభుత్వం, సంబంధిత ఇరిగేషన్ అధికారులు చివరి ఆయకట్టు వరకు కూడా నీటిని అందించాలని కోరుతున్నామన్నారు. అదే విధంగా కెనాల్ లో ఉన్న తుంగ, తీగను చెత్తను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు బైతి నవీన్, పుప్పాల రమేష్, బండి శ్రీను, దబ్బెడ రవి, సుంచు గణేష్, బండి మహేష్, బాలయ్య, శేఖర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేక్షకులను మైమరిపింప చేసిన నృత్య ప్రదర్శనలు



**మొవ్వ, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సిద్ధేంద్ర యోగి కూచిపూడి కళా పీఠం కూచిపూడి కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్ సొసైటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న కూచిపూడి పతాక స్వర్ణోత్సవాలలో భాగంగా శనివారం ప్రదర్శించిన నృత్యాంశములు ఆహుతులను రంజింప చేశాయి. ఇందిరా పరాశరం విద్యార్థులతో రంగపూజ నిర్వహించి హైందవీయం (నృత్యరూపకం)లో కూచిపూడి ప్రాధాన్యత భారతీయ సంస్కృతి సంప్రదాయాలను గురించి తెలియజేసే పాటను ప్రదర్శింపజేశారు. నాట్యరత్న మాడభూషిని రమణ సిద్ధి జగదానందకారక (నాటరాగం ఆదితాళం) అంశాన్ని ప్రదర్శించారు. సాహితీ నారాయణియం (రాగ మాలిక, ఆదితాళం) అంశాన్ని, ప్రఖ్య కొలువిదే గణపతి.(లలిత రాగం, ఆదితాళం), శివతాండవం (రాగమాలిక, ఆదితాళం.) ప్రదర్శించారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్సై ప్రవీణ్



**బెల్లంకొండ, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని ఎస్సై,ప్రవీణ్ శనివారం వాహనాలను తనిఖీ చేశారు. ఆయన వాహనాల పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రవీణ్ మాట్లాడుతూ.. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే మీతో పాటు ఇతరుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందన్నారు. మైనర్లు వాహనాలు నడిపి ఏదైనా ప్రమాదం జరిగినట్లయితే వారిపై క్రిమినల్ కేసులు తప్పవని ఎస్సై హెచ్చరించారు. ప్రతి ఒక్కరు వాహన చట్టంను పాటించాలన్నారు. ఈ తనిఖీలు ఏఎస్ఐ ముసలారావు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ కులాల సర్వేపై అభ్యంతరాల స్వీకరణ

**జిల్లా కలెక్టర్.పి.ప్రశాంతి**



**కోరుకొండ, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** షెడ్యూల్డ్ కులాలకు చెందిన కులాల సర్వే జాబితా ప్రచురణ నిమిత్తం ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలు సర్వే ప్రక్రియ డిసెంబర్ 26 నుంచి చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి శనివారం ఒక ప్రకటనలో తెలియచేసారు. షెడ్యూల్డ్ కులాల కులాల సర్వే జాబితా ప్రచురణ నిమిత్తం నిర్దుష్ట కార్యాచరణ ప్రణాళికను ప్రకటించడం జరిగిందని డిసెంబర్ 31 వరకూ కులాల సర్వే వివరాల జాబితాను ప్రభుత్వం నిర్ణీత ఫార్మాట్‌లో గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రచురించడం జరుగుతుందని పేర్కొన్నారు. జాబితాలో అందించిన సమాచారానికి సంబంధించి పౌరులు లేదా ఏదైనా మూడవ పక్షం ఫిర్యాదులు లేదా అభ్యంతరాలను లేవనెత్త వచ్చునని కలెక్టరు ప్రశాంతి తెలియ చేశారు. సంబంధిత సెక్రటేరియట్‌లోని గ్రామ రెవెన్యూ అధికారి పౌరులు లేదా ఏదైనా మూడవ పక్షం నుండి ఫిర్యాదులు లేదా అభ్యంతరాలను సేకరించి వాటిని పోర్టల్‌లో డిజిటలైజ్ చేస్తారన్నారు. ఫిర్యాదులు లేదా అభ్యంతరాలు స్వీకరించిన తర్వాత, గ్రామ రెవెన్యూ అధికారి లేవనెత్తిన సమస్యలపై క్షేత్రస్థాయి విచారణ నిర్వహిస్తామని తెలిపారు. విచారణ సందర్భంలో కనుగొన్న వాటి ఆధారంగా, గ్రామ రెవెన్యూ అధికారి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌కు సిఫార్సులను సిద్ధం చేసి నివేదిక అందజేయాల్సి ఉంటుందన్నారు. ఆమేరకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సిఫార్సులను ధృవీకరిస్తారనీ, ఆ ధృవీకరణ పత్రాల ఆధారంగా అన్ని అంశాలు పరిగణించడం జరుగుతుందనీ, అవసరమైన ఆమోదాల కోసం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ధృవీకరించిన సిఫార్సులను తహశీల్దార్ కు పంపడం జరుగుతుందని పేర్కొన్నారు. తహశీల్దార్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఇద్దరి నుండి రిమార్క్‌లు, సిఫార్సులను సమీక్షిస్తామని కలక్టర్ తెలియ చేశారు. సమీక్షను పూర్తి చేసిన తర్వాత, తహశీల్దార్ తుది నిర్ణయాన్ని పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తారు. కులాల సర్వే నివేదికను ప్రచురించే ప్రక్రియను పూర్తి చేయడానికి క్రింది సమయ కార్యాచరణ ప్రణాళిక నిర్ణయించినట్లు తెలిపారు. సంబంధిత గ్రామ సచివాలయాలు, వార్డులలో షెడ్యూల్డ్ కులాల కుల సర్వే డేటాను 26.12.2024 న ప్రచురించడం జరిగింది. వీటిపై ప్రజల నుంచి అభ్యంతరాలను ఈనెల 31వ తేదీలోగా అందచెయ్యవచ్చు అని పేర్కొన్నారు. స్వీకరించిన అభ్యంతరాలను ఆన్‌లైన్ చేయడం మరియు డేటా ధృవీకరణ చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల సంబంధిత కులాల కులాల తుది సర్వే డేటా 10.01.2025 న ప్రచురించనున్నట్లు కలక్టర్ పి.ప్రశాంతి తెలియ చేశారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజలకు కలెక్టరు విజ్ఞప్తి చేశారు.

## త్వరలో రహదారి నిర్మాణం

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**




**వలిగొండ, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోపరాజుపల్లి ఎక్స్ రోడ్ నుండి దుప్పల్లి హైస్కూల్ వరకు బిటి రోడ్డు కోసం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని స్థానికులు కోరగా దానికి వారు సానుకూలంగా స్పందించి రోడ్డు వేపిస్తాం అని హామీ ఇచ్చినట్టు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో దుపెల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు బీసు వెంకటయ్య మాజీ సర్పంచ్ గాధగోని వెంకటయ్య శోభారాణి యూత్ అధ్యక్షుడు పల్సం స్వామి, వార్డ్ నెంబర్ ఎర్ర నరసింహ మాజీ ఉప సర్పంచ్ మంగమ్మ మారయ్య, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు దేశపాక పాపయ్య, సండ్ల శ్రీను, యూత్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పలుసం నరసింహ బాసవాడ భిక్షం నకిరెకంటి నరేష్, బొల్లా విజయ్, ఉయ్యాలా లింగస్వామి అలాగే గోపరాజు పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు సలిగంజి బిక్షపతి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు పుల్లగూర్ల లింగారెడ్డి, యాదవ సంఘం మండల ప్రధాన కార్యదర్శి చిల్లర సామి, మండల నాయకులు మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పారచేత బట్టిన ట్రాఫిక్ సీఐ లక్ష్మీ మాధవి

## వాటర్ పైపులైన్ పగిలి పోవడంతో ఉప్పల్ లో ట్రాఫిక్ జామ్





**ఉప్పల్, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** ప్రజలకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ నియంత్రణే కాదు. సేవ చేయాలన్న భావన వాహనదారులకు ఇబ్బంది కలగకుండా, స్వయంగా రంగంలోకి దిగి పారచేత పట్టి ఉప్పల్ సిఐ లక్ష్మీ మాధవి జలమయమైన రోడ్డును క్లియర్ చేసిన వైనం పట్ల అందరు అభినందిస్తున్నారు. ఉప్పల్ మెయిన్ రోడ్డు పై వాటర్ పైప్ లైన్ పగలడంతో రోడ్డుపైకి వచ్చిన నీరు భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడడంతో నీటిని క్లియర్ చేసేందుకు తమ సిబ్బందితో పార చేత పట్టుకొని స్వయంగా రంగంలోకి దిగిన ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా అవసరమైన కార్యక్రమాలు చేపట్టారు.

# బెల్లంకొండ పంచాయతీలో పూడికతీత



**బెల్లంకొండ, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** బెల్లంకొండ గ్రామపంచాయతీలో శనివారం డ్రైనేజీలో పుడితే కార్యక్రమం నిర్వహించారు. గత సంవత్సర కాలం నుండి మురికి కాలువలో హై పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని గ్రామపంచాయతీ అధికారులు గ్రామపంచాయతీ సర్పంచి ఆధ్వర్యంలో కలవుల్లో ఉన్న వ్యర్థాలను పూడిక తీయడం చేశారు. కూలీలతో గత రెండు మూడు రోజుల నుండి గ్రామంలోని బీసీ కాలనీ ఓసీ కాలనీ ఎస్సీ కాలనీలలో పూడికలు తీయడం జరుగుతుంది. కాలంలో చెత్తాచెదారం పేరుకుపోయి దురవాసనతో వెదజల్లులతో ఒకసారిగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టా గ్రామ ప్రజలు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. గ్రామాలలో పరిశుభ్రంగా ఉండాలంటే ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. చెత్తాచెదారం కాలవల్లో పూడిక తీయడం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటం గ్రామపంచాయతీ బాధ్యతని సూచించారు. గ్రామ పంచాయతీలో ప్రజల సమస్యల పట్ల నిరంతరం దృష్టి సారిస్తూ పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం ఎంతో శుభదినమని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో పంచాయతీ నిధుల లేకపోవడం వల్ల గ్రామాలలో ఎలాంటి సమస్యలు పరిష్కరించలేకపోయామని. నూతన ప్రభుత్వం ఏర్పడినాక. పంచాయతీకి రావలసిన ఆర్థిక వనరులు ఆయా గ్రామ పంచాయతీలకు రావడంతో గ్రామంలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించటం జరిగిందని పేర్కొన్నారు.

# వైభవంగా అయ్యప్ప పడిపూజ



**వరంగల్, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో గల రంగసాయి పేట నాయుడు పెట్రోల్ పంప్ 43వ డివిజన్ శనివారం కొండ్రెడ్డి నవీన్ రెడ్డి గురు స్వామి నివాసంలో అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ పడిపూజ పాపేట్ల అనిల్ కుమార్ గురు స్వామి నేతృత్వంలో వేదమంత్రాలతో అభిషేకాలు పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాములు భక్తి శ్రద్ధలతో స్వాములు ఉత్సాహంతో భజనలు చేశారు కొల్లూరి యోగానంద్ గురుస్వామి బృందం పాటలతో భక్తులను ఆకట్టుకున్నారు. అత్యంత విశిష్ట కలిగినటువంటి అయ్యప్ప మహా పడిపూజను తిలకించేందుకు తండోపతండాలుగా మామునూరు తిమ్మాపురం లక్ష్మీపురం పెన్షన్ పూర్ రంగసాయిపేట అయ్యప్ప స్వాములు భక్తులు అధిక సంఖ్యలో హాజరై పడిపూజ కార్యక్రమాన్ని తిలకించారు. అనంతరం కొండ్రెడ్డి నవీన్ రెడ్డి గురు స్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు ఘనమైన బిక్షను స్వీకరించి నవీన్ రెడ్డి స్వామిని ఆశీర్వదించారు. ఈ ముఖ్యఅతిథిగా వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ హాజరై అయ్యప్ప స్వామి కి కొబ్బరికాయ కొట్టి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి సోమిరెడ్డి గీత కరుణాకర్ రెడ్డి కార్తిక్ రెడ్డి మిరియాల శ్రీనివాస్ రంజిత్ తారగాల రామదాసు కర్ణాకర్ రాంబాబు కన్నయ్య కంచ మల్లయ్య దామర కొండ కరుణాకర్ స్థానిక కాలనీవాసులు భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థి కాళ్లు మొక్కిన ఉపాధ్యాయుడు

- విద్యార్థి కాళ్లు మొక్కించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
- స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ పరామర్శించాలి
- న్యాయం జరగనీయెడల దేశవ్యాప్త ఉద్యమం
- ఉపాధ్యాయ సంఘాలతో చేన్నోజు శ్రీనివాసులు, పోలే విష్ణు భేటీ




**తుక్కుగూడ, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లా, తుక్కుగూడ ప్రభుత్వ హైస్కూల్ నందు ప్రధానోపాధ్యాయులు రాములుపై అల్లరి మూకల దాడులను నిరసిస్తూ ఉపాధ్యాయుల సంఘాలు, ప్రజా సంఘాలు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు,బహుజన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు, మాదిగ అడ్వకేట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధక్ష్యులు, హైకోర్ట్ అడ్వకేట్ పోలె విష్ణు మాట్లాడుతూ కొందరు దుండగలు అయ్యప్ప మాల వేసుకొని దాదాపు 100 మంది మత, దేవుళ్ళ పేరుతొ తుక్కుగూడ హైస్కూల్ లోకి చట్ట విరుద్ధముగా ప్రవేశించి, అక్కడి ప్రధానోపాధ్యాయులు రాములుపై దాడిచేసి, అతని బట్టలు చింపి, 8వ తరగతి విద్యార్థి కాళ్ళు మొక్కించారని, అక్కడి కొంతమంది వ్యక్తుల కాళ్ళు మొక్కించారని, అయ్యప్ప మాల వేసుకున్న విద్యార్థికీ కాళ్ళు తగిలించారని అందరి విద్యార్థుల ముందు దాడి చేసి, అల్లరి చేసి నవ్వుల పాలు చేశారని ఆందోళన వ్యక్తపరిచారు. ఉపాధ్యాయ వృత్తికి ఆటంకం కలిగించి, అవమానించారని, రాములు ఎస్సి మాదిగ కనుక అతనిపై దాడి చేశారని,దీనిపై రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, విద్యాధికారి వెంటనే స్పందించి విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని, పోలీసులు సుమోటోగా స్వీకరించి అల్లరి మూకలను అరెస్ట్ చేయాలని, భవిష్యత్ లో ఇలాంటి చర్యలు జరగకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బహుజన సైన్యం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దున్న బాలకృష్ణ, మాదిగ అడ్వకేట్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి దోమలపల్లి శివకుమార్, లా స్టూడెంట్స్ శివకుమార్ ఉపాధ్యాయ సంఘాలు, ఇతర రాజకీయ నాయకులు పాల్గొని అల్లరి మూకలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# వడ్డెర కులస్తుల హక్కుల కోసం కృషి



## రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ గా బోదాసు శ్రీనివాస్


**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం వడ్డెర కులస్తుల హక్కుల సాధనకు కృషి చేస్తానని, వడ్డెరల సంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తామని అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమితులైన బోదాసు శ్రీనివాస్ తెలిపారు. శనివారం అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్ ల ఆదేశాల మేరకు రాష్ట్ర యువజన కార్యనిర్వాహక అధ్యక్షుడుగా బోదాసు శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా యువజన అధ్యక్షులుగా చల్వ మురళిలను నియమించారు. వారికి నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బోదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ వడ్డెర కులస్తుల సంక్షేమం కోసం వారి హక్కుల సాధనకు తనవంతుగా కృషి చేస్తానని అవకాశమిచ్చిన రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ మహిళా అధ్యక్షురాలు వేముల తిరుమలా దేవి, జాతీయ యువజన అధ్యక్షులు మంజుల రమేశ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కుంచపు రమా, రాష్ట్ర ఉపాధ్యక్షులు మంజుల హనుమయ్య, రాష్ట్ర కార్మిక విభాగం సాతాల గోపాల్, రాష్ట్ర కార్మిక విభాగం ప్రధాన కార్యదర్శి ఈడగోటి నగేష్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఇరగదిండ్ల వెంకటేష్, సాతాల హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పీజేఆర్ వర్ధంతి వేడుకలు



**మేడ్చల్, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పి. జనార్దన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ మాట్లాడుతూ పిజెఆర్ కార్మిక నాయకుడు,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రిగా పనిచేశారన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గం నుండి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి అనునిత్యం ప్రజల కోసం పరితపించే నాయకుడు పిజెఆర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారాయణ, మేడ్చల్ మున్సిపాలిటీ, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లద్దిపీర్ల మురళీ గౌడ్,జీడిపల్లి రామకృష్ణ,నర్సింగ్ రావు, పత్తి ఆంజనేయులు,వేముల రంజిత్ రెడ్డి,ఎర్ర విజయ్ రావు,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ కన్వీనర్ మునిగొండ శేఖర్,మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి శ్రీనివాస్ గౌడ్,మేడ్చల్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మోనంగిరి పవన్ కళ్యాణ్,మేడ్చల్ మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బట్టు మధు,తలారి బాలు,అకుల రాజు,సామేల్ మేడ్చల్ మున్సిపాలిటీ, మండల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# గౌరవ డాక్టరేట్ అందుకున్న లాస్య ఇన్ఫోటెక్ ఎండీ ఓరుగంటి





**మేడ్చల్, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** విద్యా, నైపుణ్యాభివృద్ధి, ఉపాధికల్పన, సామాజిక సేవకి ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసారు. అట్టడుగు వర్గాలను ఉద్ధరించడానికి, ప్రజా రవాణాను మెరుగుపరచడానికి ఈ ప్రాంతంలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడానికి వెంకటేశ్వర్లు చేసిన అవిశ్రాంత ప్రయత్నాలకు ఈ ప్రతిష్టాత్మక గౌరవం అందుకున్నారు. సంవత్సరాలుగా, వెంకటేశ్వర్లు ఉపాధి అవకాశాలను సృష్టించడానికి కొత్త ఐటీ పార్క్ ఏర్పాటుతో సహా, ఈ ప్రాంతం సామాజిక ఆర్థిక పరిస్థితులను గణనీయంగా ప్రభావితం చేసే వివిధ ప్రాజెక్టులను ప్రారంభించారు. ఉత్తర హైదరాబాద్‌కు మెట్రో రైలు అనుసంధానం కోసం ఆయన చేసిన ప్రయత్నాలు సమాజం క్లిష్టమైన రవాణా అవసరాలను పరిష్కరించే దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేయడం శుభపరిణామం. అంతేకాకుండా, వెనుకబడిన వర్గాలు చాలా వెనుకబడిన వర్గాల కోసం అతని పని రాజకీయ వ్యాపార కార్యకలాపాలలో వారి భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ వారి సాధికారత కోసం భరోసా ఇస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, వృద్ధాశ్రమాలు, అనాథ శరణాలయాలకు మద్దతుగా కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాలతో పాటు విద్యార్థి మహిళా సాధికారత కోసం వెంకటేశ్వర్లు అంకితభావం సామాజిక సంక్షేమం పట్ల ఆయనకున్న లోతైన నిబద్ధతను ప్రతిబింబిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గుర్తింపు పొందడం తనకు చాలా గౌరవంగా ఉందని తన సంఘం నుండి తనకు లభించిన మద్దతుకు చాలా కృతజ్ఞతలు అని వెంకటేశ్వర్లు అన్నారు. సమాజంలో సానుకూల మార్పును తీసుకురావడానికి ఈ అవార్డు స్ఫూర్తినిస్తుందని తెలిపారు.

# నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి



**కోరుకొండ, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన జనసేన పార్టీ పిఏసి చైర్మన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర టూరిజం సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# బాబురావు మృతికి ఎమ్మెల్యే నివాళులు



**వలిగొండ, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** వలిగొండ మండలంలోని గోపరాజు పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ భర్త కాంగ్రెస్ పార్టీ నాయకులు, నీలం బాబురావు అకాల మరణం పట్ల భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పార్థివ దేహంపై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్, వలిగొండ మండల సిపిఎం కార్యదర్శి సిర్పంగి స్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అనంతరెడ్డి, నార్కట పల్లి మాజీ సర్పంచ్ పుల్లెముల అచ్చాలు గౌడ్, మాజీ ఎంపీపీ నూతి రమేష్, మార్కెట్ చైర్మన్, బీమా నాయక్ పాశం సత్తిరెడ్డి,కంకల కిష్టయ్య బత్తిని లింగయ్య, కీసర్ల మహేందర్ రెడ్డి, తుమ్మల శ్రీనివాస్, బాతరాజు బాల నరసింహ,గరిసె రవి, బిఆర్ఎస్ నాయకులు కీసర్ల సత్తిరెడ్డి, గాజుల అంజయ్య,బందారు నరసింహారెడ్డి,కాసుల వెంకన్న, బెల్లిదే నగేష్, సహదేవ్ చిలకమర్రి కనకాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీ యూనివర్సిటీ కామర్స్ విభాగంలో ఉషశ్రీకి డాక్టరేట్



**తిరుపతి, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** ప్రైమరి అగ్రికల్చరల్ కో-పరేటివ్ సొసైటిస్ అండ్ ఫార్మ్ ఫైనాన్స్ ఇన్ చిత్తూరు డిస్ట్రిక్, అన్న అంశంపై కార్వేటినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అయిన డాక్టర్ ఎస్.విజయులు రెడ్డి పర్యవేక్షణలో సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించారు. తన పరిశోదన కాలంలో ఉష పలు జాతీయ, అంతర్ జాతీయ సదస్సుల్లో పాల్గొని పరిశోదన పత్రాలు సమర్పించారు. ఆమె రూపొందించిన నాలుగు పరిశోధన వ్యాసాలు ప్రముఖ జర్నల్స్ లో ప్రచురితమ య్యాయి. 2019 లో ఎస్వీయూ కామర్స్ విభాగంలో ఆమెకు గోల్డ్ మెడల్ ఇచ్చామని ఎస్వీయూ కామర్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ జయ చంద్రా రెడ్డి, అద్యాపకులు తెలిపారు.

# మంత్రిని సన్మానించిన బీసీ సంఘం నేతలు



**తిరుపతి, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవితను జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి జగన్నాథం తన మిత్ర బృందంతో మంత్రిని సన్మానించారు. మంత్రి ఎస్, సవిత ను తిరుపతి బీసీ నాయకులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. జగన్నాథం జిల్లా అధికార ప్రతినిధి కొండా రామారావు, సంచార జాతుల నాయకులు పూసల రవి శ్రీనివాసులు తదితరులు కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకోవడం, బీసీల అభివృద్ధి కోసం ఒక ప్రణాళికను రూపొందించి తద్వారా బీసీలు అన్ని రంగాలలో ఎదిగేలా కార్యాచరణ చేపట్టాలని తెలిపారు.

# నూతన సంవత్సర వేడుకలపై ఆంక్షలు



**విశాఖపట్నం, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** డిసెంబర్ 31వ తేదీన నిర్వహించనున్న పలు ఈవెంట్లకు సంబంధించి కచ్చితంగా అనుమతులు తీసుకోవాలని విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత భాగ్చి స్పష్టం చేశారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం కొన్ని నిబంధనలు అమలు చేయాల్సిన పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ఈవెంట్లు నిర్వహించేవారు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఉంటూ వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు.

## ఎమ్మెల్సీ రామచంద్రయ్యని ఓదార్చిన ఎమ్మెల్యే



**తిరుపతి, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** టిడిపి ఎమ్మెల్సీ రామచంద్రయ్య కుమారుడు విష్ణు స్వరూప్ శనివారం గుండెపోటుతో హైదరాబాద్ లో మృతి చెందారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జనసేన నాయకులు కిలారి రోశయ్య లు హైదరాబాద్ లోని రామచంద్రయ్య నివాసంలో విష్ణు స్వరూప్ కు నివాళులు అర్పించారు. రామచంద్రయ్య కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఓదార్చారు.

## టీడీపీ నేతను పరామర్శించిన బొజ్జల బృందమ్మ

### భార్య వియోగంతో బాధపడుతున్న మాజీ ఎంపీటీసీ



**శ్రీకాళహస్తి, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పట్టణంలో తెలుగుదేశంమాజీ పట్టణ టీడీపీ అధ్యక్షులు డాంగేను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో మాజీ టీడీపీ పట్టణ అధ్యక్షులు డాంగే సతీమణి, కిట్టు మాతృమూర్తి పద్మావతి మృతి చెందారు. ఈ సందర్భంగా బొజ్జల బృందమ్మ, భార్య వియోగంతో బాధపడుతున్న మాజీ పట్టణ టీడీపీ అధ్యక్షులు డాంగేను పరామర్శించి, డాంగే సతీమణి కిట్టు మాతృమూర్తి పద్మావతి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అధైర్యపడవద్దని, ధైర్యంగా ఉండాలని మాజీ పట్టణ టీడీపీ అధ్యక్షులు డాంగేకు మనోధైర్యం కల్పించారు.


## లెప్రసీ బాధితులకు నిత్యావసరాల పంపిణీ

### ముఖ్యఅతిథిగా హాజరైన చైర్ పర్సన్




**అబ్దుల్లాపూర్ మెట్, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ కాలనీ, సంతోష్ నగర్ కాలనీ లో శనివారం గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ ప్రెసిడెంట్ జాకోబ్ సహ?కారంతో సంస్థ సిబ్బంది. స్లాప్- టిస్ రాష్ట్ర అధ్యక్షుడు యం. రమేష్ సమక్షంలో మున్సిపల్ చైర్ పర్సన్ పండుగల జయశ్రీ రాజు ముఖ్యఅతిథిగా హాజరై సుమారు 150 లెప్రసీ బాధిత కుటుంబాలకు ఐదు కెజీల రైస్, బ్లాంకెట్స్, చీరలు, షర్ట్స్ ను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు ఎం.సామ్యేల్ డోమ్నిక్ రహిమతుల్లా సిహెచ్.మల్లయ్య యం.చాకలి జె.పుల్లయ్య, యన్.పెంటయ్య, ఆర్.రాములు, యండి.ఆజీజ్ పాల్గొని గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ద్విచక్ర వాహనంతో లారీని ఢీ కొట్టి ఇద్దరి మృతి




**ధర్మపురి, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం బంజేరుపల్లి తండా(బి)గ్రామానికి చెందిన నున్సావత్ రాజశేఖర్ (27)భానోత్ సంతోష్ నాయక్(25) సం.ఇద్దరూ శుక్రవారం సొంత పనిమీద ధర్మారం మండలంలో వెళ్లి పనులు ముగించుకొని తిరిగి వారి ద్విచక్ర వాహనం పైన వారి గ్రామానికి వస్తుండగా బంజేరు పల్లి పెద్ద తండా దగ్గర ప్రధాన రహదారి పైన మంచిర్యాలకు చెందిన లారీ డ్రైవర్ మొహమ్మద్ ఫారూఖ్ ఖాన్ లారీని ఎలాంటి సూచికలు లేకుండా,నిర్లక్ష్యంగా నిలిపి ఉంచాడు.బానోతు సంతోష్ నాయక్ ద్విచక్ర వాహనం నడుపుతూ లారీని వెనుక నుండి బలంగా ఢీకొట్టాడు.ఈ ఘటనలో సంతోష్ నాయక్ తలకి తీవ్ర రక్త గాయాలయ్యి అక్కడికక్కడే మరణించినాడు. ద్విచక్ర వాహనం వెనకాల కూర్చున్న నున్సావత్ రాజశేఖర్ కు ముఖం పైన తీవ్ర గాయాలు కాగా చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించాడు.మృతుడు రాజశేఖర్ భార్య సునీత పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై శీలం లక్ష్మణ్ తెలిపారు.

## మేడ్చల్ సీఐ సత్యనారాయణకు సన్మానం



**మేడ్చల్, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల భాగంగా మేడ్చల్ మండలం, మున్సిపల్ అధ్యక్షులుగా గెలుపొందిన సంద్భంగా మేడ్చల్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ను మేడ్చల్ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జనగాం నాగరాజు గౌడ్, మేడ్చల్ మున్సిపల్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లవంగు రాకేష్ శాలువతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల యూత్ కాంగ్రెస్ ఉపా అధ్యక్షులు మోనంగిరి పవన్ కళ్యాణ్, మేడ్చల్ మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బట్టు మధు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఓబీసీ సెల్ కన్వీనర్ మునిగొండ శేఖర్, మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి శ్రీనివాస్ గౌడ్, మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నాయకులు తలారి బాలు, అకుల రాజు, సమేల్, మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చార్టెడ్ అకౌంటెంట్ జాబితాలో మరో ఇద్దరు పలమనేరు సిఏ లు





**పలమనేరు, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** నిన్న ఐ సి ఏ ఐ విడుదల చేసిన చార్టెడ్ అకౌంటెంట్ ఫైనల్ పరీక్ష ఫలితాల్లో పలమనేరుకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. పలమనేరుకు చెందిన రిషబ్ ఓస్వాల్ మొదటి ర్యాంకు సాధించాడు. పలమనేర్ పట్టణానికి చెందిన శశి శ్రీనివాస్ సీఏ ఫైనల్ లో ఫస్ట్ క్లాస్ లో పాస్ అయ్యాడు. చిన్ననాటి నుంచి వీరిద్దరూ క్లాస్మేట్స్ మరియు ఎల్ కేజీ నుండి పదవ తరగతి వరకు. ఈ మాస్ హై స్కూల్లో విద్యను అభ్యసించారు.చిన్న నాటి నుండి ఇద్దరు చదువులో చురుగ్గా ఉండేవారు. ఐ సి ఎస్ సి బోర్డు పదవ తరగతిలో 97శాతం ,96% తో ఈమాస్ స్కూల్లో రికార్డు సృష్టించారు.ఇక ఇంటర్మీడియట్ నుండి సీఏ వరకు గుంటూరు మాస్టర్ మైండ్స్ లో ర్యాంకుల పరంపర కొనసాగిస్తూనే వచ్చారు.సి ఎ ఫౌండేషన్ లో, ఆల్ ఇండియా ఒకటి రెండు, సీఎం ఎ ఫౌండేషన్ లో ఆల్ ఇండియా 1,3 సీఏ ఇంటర్లో ఆల్ ఇండియా 8,10 సీఎంఏ ఇంటర్లో ఆల్ ఇండియా 1.3 ర్యాంకులు సాధిస్తూ. పలమనేరు ఖ్యాతిని దేశస్థాయిలో తీసుకుని వెళ్లి, కలకత్తాలో, ఇద్దరికీ రెండుసార్లు ఆ రాష్ట్ర గవర్నర్ చేత సన్మానం చేయించుకున్నారు. అదే ఒరవడిని కొనసాగిస్తూ.సీఏ ఫైనల్ లో కూడా ప్రథమ ర్యాంకును రిషబ్ సాధించడం పట్ల ప్రజలు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. సిఏ పాస్ కావడమే చాలా కష్టమని, అటువంటిది ఫైనల్ లో ఇద్దరు పాస్ కావడం పలమనేర్కే గర్వకారణమని, ఈ సందర్భంగా పలువురు తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. ప్రస్తుతం ఇద్దరూ వరల్డ్ బిగ్ ఫోర్ కంపెనీ కే పి ఎం జి లో ఇంటర్న్ పూర్తి చేశారు. ఇద్దరు విద్యార్థుల తల్లిదండ్రులు రాజేష్ ఓస్వాల్ భగీరధి లక్ష్మీపతి వ్యాపారస్తులు కావడం గమనార్హం.

# ఏసీబీకి చిక్కిన దమ్మపేట సర్వేయర్

**దమ్మపేట, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ సంచలనాలకు కేంద్రబిందువుగా మారిన దమ్మపేట మండల తహసిల్దార్ కార్యాలయం మరోసారి వార్తలలో నిలిచింది.ఇప్పటికే రెవెన్యూశాఖ మంత్రి స్వయంగా కార్యాలయంలో తనిఖీలు చేసి ఇక్కడి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెట్టించిన విషయం తెలిసిందే.మరో 48 గంటలు గడవకముందే ఏసీబీ అధికారులు అదే కార్యాలయంలో సర్వేయర్ గా పనిచేస్తున్న ఎం.వెంకటరత్నం 50వేలు లంచం తీసుకుంటూ పట్టుబడటం సంచలనం అయ్యింది.దమ్మపేట మండలం మందలపల్లి గ్రామానికి చెందిన ఓ రైతుకు చెందిన 19 ఎకరాల రెండు కుంటల భూమికి సంభందించి స్థానిక రెవెన్యూ కార్యాలయంలో పాస్ బుక్ కోసం ధరఖస్తు చేసుకోగా,భూమి నీ సర్వే చేసిన సర్వేయర్ మెరుగు.వెంకటరత్నం సర్వే చేసి వివరాలను తన దగ్గరే పెట్టుకొని, రైతును లాక్షా యాభై వేల రూపాయలు డిమాండ్ చేయగా రైతు ఏసీబీ అధికారులను సంప్రదించాడు, ఏసీబీ అధికారుల పథకం ప్రకారం రైతు, సర్వేయర్ వెంకటరత్నానికి 50వేల రూపాయలు ఇచ్చే విధముగా ఒప్పందం





చేసుకొన్నాడు. ఈ క్రమంలో శనివారం దమ్మపేట మండలం గంధీనగరం వద్ద రైతు నుండి సర్వేయర్ వెంకటరత్నం 50 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అనంతరం సర్వేయర్ ను విచారించిన ఏసీబీ అధికారులతో లంచం తీసుకుంటున్నట్టు ఒప్పుకోవటంతో సర్వేయర్ ను అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ చేయనున్నట్టు తెలిపారు.

## తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే.. జగిత్యాల ఆర్డీవో మధుసూదన్

**జగిత్యాల, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** వయోవృద్ధులైన కన్న తల్లి,దండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదే నని విస్మరిస్తే శిక్షార్హులేనని,జైలు శిక్ష, జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని జగిత్యాల డివిజన్ ఆర్డీవో, వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ పి.మధుసూదన్ హెచ్చరించారు. శనివారం ఆర్డీవో ఛాంబర్లో వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం సెక్షన్ 2(బీ),సెక్షన్ 4(1), సెక్షన్ 24 కింద నమోదు అయిన కేసుల్లో కొడుకులు, కోడళ్ళు, కూతుర్లు ఆర్డీవో ట్రిబ్యునల్ కోర్టు ముందు విచారణకు హాజరయ్యారు. విచారణల్లో బుగ్గారం మండలం బుగ్గారం గ్రామానికి చెందిన కళ్లెం చిన్నన్న ,గొల్లపల్లి మండలం రాఘవపట్టణం గ్రామానికి చెందిన బోయపోతు రాజయ్య, జగిత్యాల పట్టణంకు చెందిన ఈళ్లేందుల భాగ్యమ్మ,జగిత్యాల అర్బన్ మండలం దరూర్ గ్రామానికి చెందిన మారవేణి గంగవ్వల ఫిర్యాదులపై వారి కొడుకులను, కూతుర్లను, కోడళ్లను ఆర్డీవో విచారించారు. తమ కుమారులనుంచి పోషణ, వైద్య ఖర్చులు ఇప్పించాలనే కేసుల్లో ఆవృద్ధుల తరపున సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తన వాదనలు ఆర్డీవో కు వినిపించారు. కొడుకులు,కోడళ్ళకు, ఆర్డీవో కౌన్సెలింగ్ చేశారు. అనంతరం ఆర్డీవో ఫిర్యాదుదారుల, కొడుకుల, కోడళ్ల, కూతుర్ల, వాంగ్మూలం లను విని సాక్ష్యాధారాలను పరిశీలించారు. అనంతరం సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రులను పోషించక



నిరాధరిస్తు వేధింపులకు గురిచేస్తున్న వారికి, నోటీసులు ఇచ్చినా హాజరు కాని వారికి, తీర్పులు పాటించని వారికి 6 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమాన విధించే వీలుందని కొడుకుల ను,కోడళ్లను కూతుర్లను హెచ్చరిస్తూ తల్లిదండ్రుల పోషణకు,సంరక్షణకు ఆర్డీవో ఆదేశించారు.

# మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివి



## మున్సిపల్ చైర్ పర్సన్ పండుగల జయశ్రీ

**అబ్దుల్లాపూర్ మెట్, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్. మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని చైర్ పర్సన్ పండుగల జయశ్రీ రాజు అన్నారు. శనివారం పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని 8వార్డు హనుమాన్ నగర్ కాలనీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి చైర్ పర్సన్ జయశ్రీ రాజు హాజరై మాజీ ప్రధాని డాక్టర్. మన్మోహన్ సింగ్ అకాల మరణానికి చింతిస్తూ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక రంగంలో మన్మోహన్ సింగ్ అనేక సంస్కరణలు తీసుకువచ్చారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు సిద్ధంకి కృష్ణారెడ్డి, పసుల రాజేందర్ ముదిరాజ్ కాలనీ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ లు బాల్ రెడ్డి, సుమన్ కాలనీ వాసులు మోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి పాషా, శ్రీనివాస్ గుప్తా, ముత్తి రెడ్డి వెంకటేష్ విశ్వనాథం గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించిన ఈటల



**మల్కాజిగిరి, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి నియోజకవర్గం ఎంపీ ఈటల రాజేందర్ పాత ఆల్వాల్ లోని కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ ప్రగతిని సమీక్షించారు. త్వరగా ప్రారంభించేందుకుఅవసరమైనచర్యలనుతీసుకోవాలనిసంబంధిత అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఈ కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆల్వాల్ పరిసర ప్రాంతాల ప్రజలకు సమీపంలో ఉన్న క్వాలిటీ ఆరోగ్య సేవలను అందిస్తుంది. పెద్ద ఆసుపత్రులపై భారం తగ్గిస్తూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది అన్నారు. ఈ ప్రాంతంలో ఆరోగ్య సేవల మౌలిక సదుపాయాలు విస్తరించి,ప్రజలఆరోగ్యఅవసరాలనుతీర్చేందుకుసమగ్రచర్యలు తీసుకుంటున్నాం అన్నారు. ఈ కొత్త ఆరోగ్య కేంద్రం ప్రారంభమే ప్రజలకు సేవలు అందించాలని మరింత వేగంగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెదచల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శోభారాణి ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ కు ఘన నివాళులు



**దమ్మాయిగూడ, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** భారత ప్రధానమంత్రి స్వర్గీయ మన్మోహన్ సింగ్ కు దమ్మాయిగూడ మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. శనివారం దమ్మాయిగూడ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు జూపల్లి శోభారాణి ఆధ్వర్యంలో మాజీ భారత ప్రధాని మన్మోహన్ సింగ్ అకాల మరణానికి శ్రద్ధాంజలి ఘటించారు. దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం భారతదేశానికి తీరని లోటని వారు కొనియాడుతూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దమ్మాయిగూడ మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సామల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏనుగు సంజీవరెడ్డి, మహిళ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మెరుగు సునీత, పార్టీ సీనియర్ నాయకులు ప్రసాద్ గౌడ్, సుమేష్ మోహన్, చంద్రయ్య, మహ్మద్ గౌస్, జగపతిబాబు, మాడిశెట్టి శ్రీనివాస్, రాధ, శ్రీనాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



**జగిత్యాల, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** ధర్మపురి మండలంలోని జైన, మగ్గిడి గ్రామంలో పిఎసిఎస్ సెంటర్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రమును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని పరిశీలించారు.అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉందని చెక్ చేశారు. తేమ వచ్చిన సన్నం రకం ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తూ రైస్ మిల్లులకు వేగవంతంగా తరలించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో,డి ఆర్ డి ఓ రఘువరన్, ఎమ్మార్వో, ఎంపీడీవో అధికారులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో చర్చి పాస్టర్ మృతి



**మధిర, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** చేపల చెరువును చూసే టందుకు వెళ్లి కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన ఘటన ఖమ్మం జిల్లా మధిర మండలం దెందుకూరు గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మధిర మండలం దెందుకూరు గ్రామానికి చెందిన మీసాల శ్రీనివాసరావు (జీవరత్నం) చర్చి పాస్టర్ దెందుకూరు గ్రామ చెరువులో చేపలు పెంచుతున్నాడు. అయితే చెరువులో అక్రమంగా ఎవరో రాత్రివేళ చేపల వలలు వేసి పడుతున్నారనే సమాచారంతో శనివారం రాత్రి 7:30 టైంలో మీసాల శ్రీనివాసరావు,మరో వ్యక్తిని వెంటబెట్టుకో చెరువు వద్దకు వెళ్లాడు చెరువుకి విరుపక్కల ఎవరైనా ఉన్నారా అని చూసే క్రమంలో పక్కనే ఉన్న పత్తి చేనుకి అడవి పందులకు అమర్చిన కరెంట్ పెన్సింగ్ వైర్లలు తగిలి మీసాల శ్రీనివాసరావు మృతి చెందాడు.మృతునికి భార్య ఒక కుమారుడు,ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.



భారత దేశం తరపున అమెరికా కాలిఫోర్నియాలో జరిగిన ప్రపంచ క్యారం పోటీలలో విజేతలుగా నిలిచిన కే.శ్రీనివాస్, ఎస్.ఆదిత్య, ఎం.ఏ.హకీమ్, ఎస్.అపూర్వ లను తెలంగాణ క్యారం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్యారం అసోసియేషన్ ప్రధానకార్యదర్శి మదన్ రాజ్, బి.కే.హరనాథ్, ప్రవీన్ కుమార్, శోభన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

*-అంబర్ పేట, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):*

## సీఎం కప్ 2024 కిక్ బాక్సింగ్ పోటీలు

### మూడవ స్థానంలో నిలిచిన రిషిక్



**మేడ్చల్, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** సీఎం కప్ 2024 హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఈ నెల 27,28 తేదీలలో జరిగినటువంటి కిక్ బాక్సింగ్ రాష్ట్రస్థాయి పోటీల్లో మేడ్చల్ పట్టణానికి చెందిన యూనివర్సల్ 369 కిక్ బాక్సింగ్ అకాడమీ స్టూడెంట్ కె రిషిక్ అండర్ 37 వెయిట్ కేటగిరిలో మూడో స్థానంలో నిలిచాడు.వీరిని తెలంగాణ స్టేట్ కిక్ బాక్సింగ్ ప్రెసిడెంట్ రామాంజనేయులుసెక్రటరీమహిపాల్ అభినందించారు. ఫిబ్రవరిలో ఢిల్లీలో జరగబోయే అంతర్జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు యూనివర్సల్ 369 కిక్ బాక్సింగ్ అకాడమీ నుండి సుమారు పది మందిని ఈ పోటీలకు పంపడం జరుగుతుంది. వీరందరికీ అంతర్జాతీయ స్థాయిలో శిక్షణ ఇచ్చి బంగారు పథకాలు సాధించుకొని వస్తామని అకాడమీ చీఫ్ కోచ్ జి. సాయికుమార్ తెలిపారు.



మల్కాజిగిరి సర్కిల్ మౌలాలి డివిజన్ పరిధి పలు కాలనీ రోడ్లు మరీ అద్వానంగా ఉన్నాయని వాటికి నిధులు మంజూరు చేయించాలని డివిజన్ కార్పొరేటర్ సునీత యాదవ్ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ను కలిసి కోరుతూ వినతి పత్రం అందజేశారు.

*-మల్కాజిగిరి, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):*



# తెలంగాణ రాష్ట్ర సెయిలింగ్ చాంపియన్లుగా గోవర్ధన్, తనూజ

**హైదరాబాద్, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సెయిలింగ్ చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్‌కు చెందిన భారత నంబర్ వన్ సెయిలర్ గోవర్ధన్ పల్లారా సబ్ జూనియర్ విభాగంలో విజేతగా నిలిచాడు. భారత రెండో ర్యాంకర్ దీక్షిత కొమరవెల్లి రన్నరప్‌గా నిలిచింది. సబ్ జూనియర్ బాలికల విభాగంలో హైదరాబాద్ సెయిలర్ తనుజా కామేశ్వర్ ట్రోఫీ గెలిలిచింది. మొత్తం తొమ్మిది రేసుల్లో గోవర్ధన్ 25 పాయింట్లతో అగ్రస్థానం సాధించాడు. చివరి రేసుకు ముందు అతను ఓవరాల్‌గా రెండవ స్థానంలో నిలిచాడు. ఆఖరి రేసులో గోవర్ధన్, దీక్షిత మధ్య హెూరాహెూరీ పోటీకి నిలిచింది. ఒక దశలో నాలుగో స్థానానికి పడిపోయిన గోవర్దన్ చివరి లెగ్‌లో అద్భుతంగా పుంజుకొని తిరిగి అగ్రస్థానానికి వచ్చాడు. ఆఖరి రేసులో రెండు నుంచి 14వ స్థానానికి పడిపోయినా ఓవరాల్‌గా 27 పాయింట్లతో ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. దాంతో గోవర్ధన్ రాష్ట్ర సబ్ జూనియర్ చాంపియన్‌గా, దీక్షిత రన్నరప్‌గా నిలిచారు.

# అదుపుతప్పి పడిపోయిన కాంక్రీట్ మిల్లర్, ట్రాక్టర్

### నలుగురికి తీవ్ర గాయాలు, మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు తరలింపు



**మాసాయిపేట్, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** స్లాబు వేయడానికి ట్రాక్టర్ మిల్లర్ పై వెళుతున్న పదిమందికి తీవ్ర గాయాలు. నూతన గృహ నిర్మాణంలో భాగంగా మాసాయిపేట్ పరిధిలో బోల్తా కొట్టిన మిల్లర్ ట్రాక్టర్ వివరాల్లోకి వెళితే మెదక్ జిల్లా చిన్న శంకరంపేట్ మండలంలోని సూరారం గ్రామంలో నూతన గృహ నిర్మాణ స్లాబ్ పని నిమిత్తం చేగుంట మండలం అనంతగిరిపల్లి నుండి 17మంది కూలీలు వెళ్తుండగా మాసాయిపేట గ్రామ శివారులో అదుపుతప్పిన మిల్లర్ ట్రాక్టర్ బోల్తా కొట్టడం జరిగింది. ఈ ఘటనలో పదిమందికి గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పదిమందిలోని నలుగురికి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించడం జరిగింది, మిగతా ఆరుగురికి తూప్రాన్ ధవఖానలో చికిత్స చేస్తున్నారు.

# నేడు కూచిపూడిలో స్థూపావిష్కరణ



కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 50 అడుగుల కూచిపూడి పతాక స్తూపం ఆదివారం ఆవిష్కరించ నున్నట్లు ఉత్సవ కమిటీ కన్వీనర్ డాక్టర్ వేదాంతం వెంకట నాగ చలపతిరావు తెలిపారు. దేశ విదేశాలలోని పలు ప్రాంతాలనుంచి తరలివచ్చిన నాట్యాచార్యులు కళాకారుల సమక్షంలో అలనాటి నాట్యాచార్యులు నృత్య వాచస్పతి వేదాంతం పార్వతీశం ఆలోచనలతో కూచిపూడి పతాకం రూపుదిద్దుకోగా చిత్రకారులు, ఆయన శిష్యులు భాగవతుల రామకృష్ణశర్మ కుంచె నుంచి జాలువారిన ఈ పతాకం స్వర్ణోత్సవాల సందర్భంగా ఆవిష్కరిస్తున్నారు.

# ఉచిత విద్యను.. అందని ద్రాక్షగా మార్చిన ఘనుడు

- మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి
- జవహర్ నవోదయ పాఠశాలను
- మేడిపల్లిలో ఏర్పాటు చేయాలి

**బోడుప్పల్, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో ఇటీవల కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఏడు జవహర్ నవోదయ పాఠశాలలను కేటాయించడం జరిగింది. అందులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు కూడా జవహర్ నవోదయ పాఠశాలను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమని ఇందుకు ప్రత్యేక చొరవ చూపిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ నాయకుడు దేవరకొండ వెంకటాచారి కృతజ్ఞతలు తెలిపారు. మేడ్చల్ జిల్లాకు కేటాయించిన నవోదయ పాఠశాలను బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో లేదా మేడిపల్లి మండల పరిధిలో స్థాపించే విధంగా ముఖ్యమంత్రి సంబంధిత కేంద్రమంత్రులు, అధికారులతో చర్చించి చర్యలు తీసుకోవాలని టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ కు వినతిపత్రం ద్వారా కోరడం జరిగింది. పౌరుల ప్రాథమిక హక్కైన ప్రభుత్వ విద్యను పూర్తిగా ప్రైవేట్ పరంచేసి తనకుటుంబం పేరిట అనేక విద్యాసంస్థలు స్థాపించి, పేదప్రజలకు ఉచిత విద్య అందని ద్రాక్షగా మార్చిన ఘనుడు స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి అని ఆయన విమర్శించారు.

కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా అందించే విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి, వారి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలలకు గులాబి రంగు పులిమి పాఠశాలలను బీఆర్ఎస్ పార్టీ ఆఫీసులుగా మార్చిన ఘనత మల్లారెడ్డికె దక్కుతుందని వెంకటాచారి దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి చొరవతో ఇప్పటికైనా మేడ్చల్ జిల్లాకు సైనిక్ స్కూల్ రావడం హర్షనీయమని, ఇలాంటి విద్యాసంస్థ ద్వారా ఉత్తమ ప్రమాణాలతో విద్యనభ్యసించే అవకాశం పేదమధ్య తరగతి విద్యార్థులకు ఉచితంగా దక్కుతుందని తద్వారా వారి జీవితాలు మెరుగు పడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పేదమధ్య తరగతి ప్రజలు అధికంగా నివసించే మేడిపల్లి మండలంలో సైనిక్ స్కూల్ నెలకొల్పితే నిరుపేద తల్లిదండ్రులకు వారి పిల్లలకు ఉత్తమ శిక్షణ అందించేందుకు మంచి అవకాశం కలుగుతుంది కావున ఈ విషయంలో వెంటనే స్పందించి కేంద్రరాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో పాటు సంబంధిత అధికారులతో చర్చించి పాఠశాల స్థాపించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తోటకూర వజ్రేష్ యాదవ్ ను కోరారు. ఈ విషయంపై స్పందించిన తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రజా



సంక్షేమం విషయంలో తాము వెనక్కి తగ్గేదిలేదని, ఈ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తు కోసం కచ్చితంగా కేంద్ర, రాష్ట్ర పెద్దలతో పాటు సంబంధిత అధికారులతో చర్చించి ఈ అంశంపై ప్రజాభీష్టం మేరకు చర్యలు చేపడతానని తెలిపినట్లు దేవరకొండ వెంకటాచారి వెల్లడించారు.

# కళ్యాణ లక్ష్మిని కాజేసిన ఇల్లందు అధికారులు

- 2022వ సంవత్సరం కళ్యాణ లక్ష్మికి సంబంధించిన డేటా లేదంటున్న సిబ్బంది
- కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన స్పందించని ఎమ్మార్వో
- చెక్కు వచ్చింది మరెవరికో ఇచ్చామంటూ నీళ్లు నములుతున్న అధికారులు






**ఇల్లందు, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండల రెవిన్యూ కార్యాలయంలో వివిధ పనుల కోసం వచ్చే ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తు పీడిస్తున్నారనే ఆరోపణలు అనేకం ఉన్నాయి. ఇవి కాకుండా ప్రభుత్వ పథకాల సొమ్మును దుర్వినియోగం చేస్తూ దోచేస్తున్నట్లు సమాచారం. 2022 కళ్యాణ లక్ష్మికి సంబంధించిన డేటా లేదనటంపై సర్వత్ర విమర్శలు. నిరుపేద కుటుంబికురాలైన కరకపల్లి జ్యోతి వైఫ్ ఆఫ్ రాజు (లేటు) తన కుమార్తె కరకపల్లి కిరణ్మయి 2022న వివాహం చేసి కళ్యాణ లక్ష్మికి సంబంధించిన అన్ని పత్రాలను సమకూర్చి. సెల్ నెంబర్ తో సహా రెవిన్యూ ఆఫీసులో దరఖాస్తు చేయడం జరిగిందని దరఖాస్తురాలు తెలిపారు. మూడు సంవత్సరాలు గడుస్తున్న అధికారులు రేపు మాపు అంటూ కాలయాపన చేస్తూ తిప్పిస్తున్నారంటూ వాపోయారు, అప్పు తెచ్చి కూతురు పెళ్లి చేసి వడ్డీలు కట్టలేక, కళ్యాణ లక్ష్మి చెక్కు రాకపోవడంతో, అడగని అధికారులు లేరు, ఆశ్రయించని రాజకీయ నాయకులు లేరు. వృద్ధురాలై కంటి చూపు సరిగా లేక. ఏమి చేయాలో పాలు పోక తన అల్లుడు సహాయంతో ఆర్డీవో కు ఫిర్యాదు చేయగా ఫలితం లేకపోవడంతో జిల్లా కలెక్టర్ కార్యాలయ గ్రీవెన్స్ డే లో కలెక్టర్ దృష్టికి తీసుకు పోవడం జరిగిందని తెలిపారు. వెంటనే కలెక్టర్ స్పందించి ఆర్డిఓ కు ఇట్టి విషయంపై చర్యలు చేపట్టాలని సూచించారు. పై అధికారుల స్పందించిన ఇల్లందు తాసిల్దార్ మాత్రం దరఖాస్తు దారుని చెక్కు విషయంపై స్పందించక పోవడం లో అంతర్యం ఏమిటో నేటికీ అర్థం కావట్లేదంటున్నారు. రెవిన్యూ కార్యాలయ సెక్షన్ లో అధికారిని నిలదీయగా కళ్యాణ లక్ష్మి చెక్కు వచ్చిందని అది ఇవ్వడం జరిగిందని ఎవరికిచ్చామో తెలియదంటూ పొంతన లేని సమాధానం చెప్పుతుండటం గమనర్హం. దరఖాస్తుదారుల ఫోన్ నెంబర్ తో సహా దరఖాస్తు చెయ్యగా వేరొకరికి ఎలా ఇచ్చారంటూ ప్రశ్నిస్తున్నారు. నోటరీ చేయించి ఇస్తే పై అధికారులకు తెలియ పరుస్తామంటూ మభ్య పెడుతున్న అధికారులు. సర్కారు పథకానికి తూట్లు పొడుస్తూ కళ్యాణి లక్ష్మీ నిధులు స్వాహా చేసి నిజమైన లబ్దిదారులకు చెక్కు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తూ పక్క తోవ పట్టించిన అధికారులపై విచారణ చేపట్టాలని దరఖాస్తురాలు స్థానిక ప్రజలు కోరుతున్నారు.

### జిల్లాలో ముగ్గురు మంత్రులున్నా...

# పస్తులుంటున్న పంచాయతీ సిబ్బంది

### రెండవ రోజు టోకెన్ సమ్మె




**రఘునాదపాలెం, డిసెంబర్ 29 (నిఘా న్యూస్):** ముగ్గురు మంత్రులు ఉన్నా పస్తులుంటూ గ్రామాల్లో పనిచేస్తున్న పంచాయితీ కార్మికులకు నెలలు తరబడి వేతనాలు రాకపోవడం సరైనది కాదని కార్మిక సంఘాల ఎఐటియుసి, సిఐటియు, టియుసిఐ, నేతలు తోట రామాంజనేయులు, యన్. నవీన్ రెడ్డి, జి.రామయ్య, మంద వెంకటేశ్వర్లు, ఎఐటియుసి గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్య ప్రభుత్వాన్ని విమర్శించారు. శనివారం ఖమ్మం జిల్లా రఘునాదపాలెం మండల కేంద్రంలో ఎండివో. కార్యాలయం ఎదుట రెండోవ రోజు పెండింగ్ వేతనాల కోసం కొనసాగుతున్న టోకెన్ సమ్మె శిబిరంలో కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు అనేక నెలలుగా వేతనాలు రాక పోవడంతో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ల రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు రెండు రోజులు సమ్మె చేయాలని పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం పంచాయతీ కార్మికులను విస్మరించిందని గ్రామాల్లో మల్టీ పర్పస్ విధానం తెచ్చి కార్మికులను గందరగోళానికి గురిచేసిందని అందుకే గత ఎన్నికల్లో పాలకులకు సరైన గుణపాఠం చెప్పారని పంచాయతీ సిబ్బందికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా పంచాయతీ సిబ్బంది విషయంలో ఉలుకు పలుకు లేదని ఎద్దేవా చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మంలో ఉన్న ముగ్గురు మంత్రులు పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న పెండింగ్ వేతనాల సమస్యలతో పాటు ఇతర సమస్యలు పరిష్కరించాలని గ్రామాల్లో మల్టీ పర్పస్ విధానం రద్దు చేసి పాత పద్దతిలో కార్మికుల పని విధానం కొనసాగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించకుంటే రానున్న రోజుల్లో దశలవారీగా అవసరమైతే నిరవధికంగా సమ్మెకు సిద్ధం అవడం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ ఖమ్మం ఏరియా కార్యదర్శి కె.శ్రీనివాస్, జేఏసీ నాయకులు జి.రామ్ దాస్, నెహ్రూ, భద్రు, సంపత్, వెంకటేష్, విజయలక్ష్మి, కృష్ణ, వీరయ్య, రవి, శ్రీను, విజయ్ రాజు, సుధాకర్, జాన్, వెంకటేశ్వర్లు, ఉపెందర్, మంగీలాల్, రాజగోపాల్, రాము, ఉపేందర్, ప్రవీణ్, ప్రభాకర్, శ్రీను, సీతారాములు, కళావతి, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జట్టులోకి.. తెలంగాణ క్రికెటర్ల సంఖ్య పెంచేందుకు కృషి

### మహిళ క్రికెటర్లు త్రిష, ధ్రుతిని స్ఫూర్తిగా తీసుకోవాలి హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్ మోహన్‌రావు



**ఉప్పల్, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** ఐసీసీ మహిళల అండర్–19 టీ20 వరల్డ్‌కప్‌కు ఎంపికైన తెలంగాణ క్రికెటర్లు జి.త్రిష, కె.ధ్రుతిని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఘనంగా సన్మానించింది. శనివారం ఉప్పల్ స్టేడియంలో ఇరువురిని హెచ్‌సీఏ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్‌రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్ రావు మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మక వరల్డ్‌కప్ వంటి మెగా టోర్నమెంట్‌కు ఇద్దరు తెలంగాణ క్రికెటర్లు ఎంపికవడం గర్వంగా ఉందన్నారు. వీరు ఈ స్థాయికి చేరుకోవడానికి వారి తల్లిదండ్రులు, కోచ్‌లు పడిన శ్రమ మాటల్లో చెప్పలేనిదని తెలిపారు. వర్ధమాన క్రికెటర్లు వీరిని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. జాతీయ జట్టులో, డబ్ల్యూపీఎల్ (మహిళల ప్రీమియర్ లీగ్)లో మరింత మంది తెలంగాణ క్రికెటర్లు ప్రాతినిధ్యం వహించేలా తమ కార్యవర్గం కృషి చేస్తోందని చెప్పారు. వరల్డ్‌కప్‌లో ఆడి వచ్చాక ఈ ఇరువురు ప్లేయర్లకు నగదు బహుమతి ప్రకటిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీఏ కార్యదర్శి దేవ్‌రాజ్, సహాయ కార్యదర్శి బసవరాజు, కౌన్సిలర్ సునీల్ అగర్వాల్, ఐసీఏ సభ్యురాలు వంకా రోమ తదితరులు పాల్గొన్నారు.

# పాన్ షాపులను తనిఖీ చేసిన పోచారం సీఐ




**ఘట్‌కేసర్, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పాన్ షాప్ లను సీఐ రాజు తన సిబ్బందితో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఐ రాజు మాట్లాడుతూ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాచకొండ కమిషనరేట్, మల్కాజిగిరి డిసిపి ఆదేశాల మేరకు శనివారం తనిఖీలు చేపట్టామని తెలిపారు. రాబోయే నూతన సంవత్సర వేడుకలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టామని వారు వివరించారు. పాన్ షాపులలో ఎలాంటి మత్తుపదార్థాలు గంజాయి వంటి చాక్లెట్లు ఇతరత్రా మత్తు పదార్థాలు ఏమైనా విక్రయిస్తున్నారా అనే ఉద్దేశంతో ఈ తనిఖీలను చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐలు నాగార్జున రెడ్డి, శివ కృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

# వరంగల్‌లో... ఫలహారం అవుతున్న ఆజం జాహి భూములు

- ఆజం జాహి భూములను కబ్జాల చెర నుండి విడిపించండి
- మిల్లు కార్మికులకు దారి చూపండి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి

**వరంగల్, డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** వరంగల్ నగరం నడి బొడ్డున గల ఆజాంజా హి వస్త్రపరిశ్రమకు చెందిన భూములపై ప్రభుత్వం తక్షణమే జ్యుడిషల్ విచారణ జరిపి తెలంగాణకు తలమాణికమైన అజం జాయ్ భూములను పరిరక్షించాలని కంపెనీ కార్మికులు డిమాండ్ చేశారు. భూములను ప్రజా ప్రయోజనాలకు ఉప యోగించాలని విజ్ఞప్తి చేశారు. అజంజాయ్ మిల్లును కార్మికుల ఉద్యోగాలను కాపాడుతానని ఎన్నో రాజకీయ పార్టీల నాయకులు కార్మికులను ఉద్యమాల పేరు మీద నమ్మించి నాయకులయినారే తప్ప కార్మికులకు చేసింది ఏమి లేక పోగా మిల్లును మూసివేసి కార్మికులను రోడ్డు మీద వేసిన సంగతి కార్మికులు తెలంగాణ ప్రజలు మరచి పోనిది తెలంగాణ సాధనకై తెగించి కొట్లాడిన అజంజాయ్ మిల్లు కార్మికులకు న్యాయం చేయండి. మిల్లు మూసివేతతో రోడ్డుపాలైన అజంజాయ్ మిల్లు కార్మికులకు మిల్లు భూములలో కొంత స్థలాన్ని పునరావాసం కోసం ఇంటి స్థలాలకు కేటాయించాలని గత 20 సంవత్సరాల కింద తమ న్యాయమైన డిమాండ్లతో ఎన్నో నిరసన కార్యక్రమాలు చేశారని కార్మికులకు న్యాయం చేస్తనన్న పార్టీలు పక్కకు జరగడంతో దిక్కులేని పరిస్థితిలో తెలంగాణను నమ్ముకున్న అమాయకులైన కార్మికులు తమ న్యాయ పోరాటంతో విజయం సాధించుకున్నప్పటికీ మరో సారి మోసం చేయడానికి కొందరు ప్రయత్నాలు మొదలు పెట్టారు. కావున వెంటనే ముఖ్యమంత్రి చొరువ తీసుకుని అజంజాయి భూములపై జ్యుడిసియల్ ఎంక్వయిరీ జరిపించి న్యాయపరంగ కార్మికులకు చెందవలసిన నివాస స్థలాలను కార్మికులకు ఇప్పించి మిగత స్థలాలను ప్రజాప్రయోజనాలకు కేటాయించాలని తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక తరుపున రాష్ట ముఖ్య మంత్రికి విజ్ఞప్తి చేశారు. వరంగల్ నగరంలో కాశీబుగ్గ కూడలి సమీపంలో గల ఆజాంజాహి మిల్లు కార్మికులకు చెందిన కార్యాలయంను తొలిగించి వ్యాపార కాంప్లెక్స్ నిర్మాణం చేయుటకు నగరానికి చెందిన ఒక వ్యాపార వర్గం తప్పుడు పత్రాలు సృష్టించి ఆక్రమించాలని ప్రయత్నం చేశారు. కార్మికులు, కొందరు ప్రముఖుల జోక్యంతో ప్రస్తుతం నిర్మాణ పనులు ఆగినవి. కాని ఆస్థలానికి ఆక్రమిత వ్యాపార వర్గం నుండి ఇంక ప్రమాదం పొంచే వున్నది.

అజాంజాహి వస్త్రపరిశ్రమ నైజాం కాలంలో కట్టబడింది. ఇక్కడి నుండి ఇతరదేశాలకు వస్త్రాలను ఎగుమతి చేసిన చరిత్ర దానికి వున్నది. అప్పటి ప్రభుత్వం కంపెనీ అవసరాల కోసం వివిధ మార్గాల ద్వార భూమిని సేకరించుకున్నది. కాల క్రమంలో ప్రభుత్వాల నిరాధారణకు గురై 1991 నుండి బలహీన పడుతు 2002 లో కంపెని పూర్తి మూసి వేతకు లోనైంది. అప్పటి వరకు మిల్లు భూమి 226 ఎకరాలుగా చెప్పబడింది. తదనంతరం ఈ భూమి



వరంగల్ కూడా, సంస్థకు 117-20, ఎపి హౌసింగ్ బోర్డ్ వారికి, 65 ఎకరాలు, రాంకి వారికి 30ఎకరాలు అమ్మకాలు జరిగినట్లు ప్రచారంలో వుంది. ఇందులో మిగులు భూమి ఎక్కడ వుందో అధికారులు నిర్ధారించలేదు. కారణంగా అట్టి భూమి కబ్జదారులు కాజేశారని ప్రజలలో చర్చ జరుగుతున్నది. కావున మొత్తం మిల్లు భూమిఎంత? అది, ఎక్కడ, ఎంత వున్నది ఎవరివద్ద ఎంత వున్నది ప్రజలకు తెలియాల్సి వుంది. ఆజాం జాహి వస్త్రపరిశ్రమ వరంగల్ కీర్తి గుర్తుగా ఉండేది అ మిల్లు భూములు ప్రజా ప్రయోజనాలకు ఉపయోగ పడే విధంగా ప్రభుత్వ చర్యలు ఉండాలి. తక్షణం విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి చేత విచారణ జరిపించి మిల్లు భూములకు దూరాక్రమణ దారుల నుండి రక్షణ కల్పించి వరంగల్ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తూ, తదుపరి చర్యలు తీసుకోవలసిందిగా తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక నేతలు విజ్ఞప్తి చేశారు.

# కోడి పందెం రాయిళ్ళపై బైండోవర్ కేసులు

### పెద్దాపురం ఎస్ఐ మౌనిక



**పెద్దాపురం, డిసెంబర్ 28(నిఘా న్యూస్):** పెద్దాపురం పట్టణ, మండల పరిధిలో రాబోయే సంక్రాంతి పండుగ పురష్కరించుకుని జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్, డీఎస్పీ డి.శ్రీహరిరాజు, సీఐ టి.క్రాంతికుమార్ ఆదేశాలు మేరకు కోడి పందాళ్ళు నిర్వహించే 20 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్సై వి.మౌనిక తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఎలాంటి అసాంఘిక కార్యాకలపాలు, జూదాలు, పేకాట, అమ్మాయిలతో రికార్డింగ్ డాన్సులు నిర్వహించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచి, చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై మౌనిక వివరించారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com